సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM
Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | మంగళవారం 30 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 274
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## నగరంలో పేదలకు రూ.5కే ల్పాహారం

### రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం: హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మిగతా 2 లో..

## అగ్రస్థానంలో ఐఐటీ మద్రాస్

### వరుసగా పదేళ్లు ప్రథమ స్థానంలో..

### 7స్థానంలో ఐఐటీ హైదరాబాద్

న్యూఢిల్లీ, సెప్టెంబర్29(సాక్ష్యం): ఇండియాలో దాదాపు మూడువేలకు పైగా ఇంజినీరింగ్ కళాశాలలు పలు బ్రాంచీల్లో కోర్సులు అందిస్తున్నాయి. వీటిలో మేటి సంస్థల జాబితాను నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ 2 లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం..

### తొలిరోజు ఎనిమిది మందిపై విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. సోమవారం ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుపు న్యాయవాదులు పిటిషన్ దారులను 2 లో

## ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

తిరువనంతపురం, సెప్టెంబర్29(సాక్ష్యం): ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, ప్రతిపక్ష యునైటెడ్ 2 లో

## పంచాయతీ కార్యదర్శులకు గుడ్ న్యూస్

### 104 కోట్ల బిల్లులు విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్29(సాక్ష్యం): ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. పంచాయతీ కార్యదర్శులకు గుడ్ న్యూస్ చెప్పింది. రూ. 104 కోట్ల పంచాయతీ కార్యదర్శుల బిల్లులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2 లో

# విదేశీ సినిమాలపై 100 శాతం సుంకం

### భారతీయ సినిమాలపై పడనున్న ప్రభావం

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం



న్యూఢిల్లీ, సెప్టెంబర్29(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరగని అన్ని సినిమాలపై 100% టారిఫ్‌లు విధించనున్నట్టు ప్రకటించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్‌లో ఈ ప్రకటన చేస్తూ, "మా సినిమా బిజినెస్‌ను ఇతర దేశాలు చిన్నపిల్లల చేతిలో చాక్లెట్‌ను దొంగిలించినట్లుగా తీసుకున్నాయని" విమర్శించారు. మే నెలలో మొదటిసారిగా ఈ ఆలోచనను ముందుగా ప్రస్తావించిన ట్రంప్, ఇప్పుడు దీన్ని అమలు చేస్తామని ధృవీకరించారు. ట్రంప్ తన పోస్ట్‌లో, "అమెరికా సినిమా పరిశ్రమ మరణిస్తోంది. ఇతర దేశాలు మా ఫిల్మ్‌మేకర్లు, స్టూడియోలను ట్యాక్స్ ఇన్సెంటివ్స్‌తో ఆకర్షిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న మిగతా 2 లో..

## సాగునీటి సంఘాలతో చెరువుల నిర్వహణ


### స్థానిక ఎన్నికల అనంతరం నిర్ణయం

### ఆల్మట్టిపై కేటీఆర్ అసంబద్ధ విమర్శలు

### మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం): సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి అన్నారు. మిగతా 2 లో..

- మోగిన స్థానిక ఎన్నికల నగారా
- బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్‌క్లియర్
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- తరువాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని వెల్లడి
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8లలో పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫలితాలు




# స్థానిక సమరానికి మోగిన నగారా

తెలంగాణలో స్థానిక సమరానికి నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఎంతోమంది ఆశావహులను 'ముగ్గురు పిల్లల' నిబంధన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎన్నికల ప్రకటనతో సంతోషించాలో, ఈ నిబంధన చూసి నిరాశ చెందాలో తెలియని గందరగోళంలో పలువురు నేతలు ఉన్నారు.



హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం: తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, మిగతా 2 లో..





# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

### హర్షం వ్యక్తం చేసిన మంత్రులు

### వేడుకకు హాజరైన అందాల ముద్దుగుమ్మలు

హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం): తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నందుకు మంత్రులు సీతక్క,జూపల్లి కృష్ణారావులు హర్షం వ్యక్తం చేశారు.గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు మిగతా 3 లో..

### ఘనంగా సద్దుల బతుకమ్మ

- ఆటాపాటలతో ఊరూవాడల్లో సందడి
- పూల వనమైన తెలంగాణ పల్లెలు
- సంబూరపడ్డ ఆడిపాడిన మహిళలు

హైదరాబాద్, సెప్టెంబర్29(సాక్ష్యం): సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సోమవారం భక్తిశ్రద్ధలతో మిగతా 3 లో..

## దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్

- పట్టుకున్న రాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు
- ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్
- పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు
- మొదటిసారిగా పైరసీ గ్యాంగ్ అరెస్ట్

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్, సెప్టెంబర్29(సాక్ష్యం): ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్ లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను మిగతా 3 లో..

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

### ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్

### కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు

### ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్




హైదరాబాద్, సెప్టెంబర్29(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్‌ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికులు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన్న ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# విదేశీ సినిమాలపై 100 శాతం సుంకం

మొదటిపేజీ తరువాయి..

అన్ని సినిమాలపై 100% టారిఫ్ విధిస్తాను" అని పేర్కొన్నారు. మేలో మొదటిసారిగా ఈ ఆలోచనను ప్రస్తావించినప్పటికీ, ఇప్పుడు దీన్ని "నేషనల్ సెక్యూరిటీ థ్రెట్"గా పేర్కొని అమలు చేస్తామని చెప్పారు. మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వాయిట్ వంటి హాలీవుడ్



స్టార్లను "స్పెషల్ అంబాసిడర్లు"గా నియమించి, పరిశ్రమను "బిగ్గర్, బెటర్, స్ట్రాంగర్" చేస్తామని హామీ ఇచ్చారు. టారిఫ్‌లు వస్తువులపై మాత్రమే వర్తిస్తాయి, సర్వీసెస్‌పై కాదని ట్రంప్ నిర్ణయం కోర్టుల్లో నిలబడదని కొంత మంది అంటున్నారు. విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం అవకాశం ఉంది. యూఎస్ మార్కెట్ భారతీయ సినిమాలకు ముఖ్యమైన ఓవర్సీస్ ఆదాయ మూలం. సంవత్సరానికి సుమారు 100 మిలియన్ డాలర్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ టారిఫ్‌లు అమలైతే, యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమా రైట్స్ కొనుగోలు చేయడానికి వెనుకాడతారు. ట్రంప్ ప్రకటన ప్రకారం, యూఎస్ బయట తయారైన అన్ని సినిమాలపై 100 శాతం టారిఫ్ విధిస్తారు. ఉదాహరణకు, ఒక భారతీయ సినిమా యూఎస్ డిస్ట్రిబ్యూటర్ రైట్స్‌ను 1 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తే, అదనంగా 1 మిలియన్ డాలర్ల టారిఫ్ చెల్లించాలి. మొత్తం ఖర్చు 2 మిలియన్ డాలర్లు అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లకు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది, ఫలితంగా టికెట్ ధరలు పెరిగి, ప్రేక్షకులు తగ్గవచ్చు. భారతీయ సినిమాలు యూఎస్‌లో ప్రవాసులు మార్కెట్‌పై ఆధారపడతాయి. ఈ మార్కెట్‌లో హిందీ సినిమాలు 40-60% ఓవర్సీస్ ఆదాయం, సౌత్ ఇండియన్ సినిమాలు 12-70% ఆదాయం పొందుతాయి.

గత 10 సంవత్సరాల్లో భారతీయ సినిమాలు యూఎస్ బాక్సాఫీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాయి. %×వీణఎ% డేటా ప్రకారం, టాప్ 10 సినిమాలు మొత్తం 100 మిలియన్ డాలర్లకు పైగా సంపాదించాయి. ఈ టారిఫ్‌లు అమలైతే, ఇలాంటి హిట్‌లు దూరమవుతాయి. టారిఫ్‌లు అమలైతే, డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమాలు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవచ్చని అంటున్నారు.

# స్థానిక సమరానికి మోగిన నగారా

మొదటిపేజీ తరువాయి..

656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు



ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు.రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

# సాగునీటి సంఘాలతో చెరువుల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామన్నారు. ప్రతి సంఘానికి నీటిపారుదలశాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని చెప్పారు. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలు ఏర్పాటు చేస్తాం. నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటు చేయాలని గతంలో కోదండరెడ్డి కోరారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో వాదిస్తాం. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు. ప్రాజెక్టులపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆల్మట్టి ప్రాజెక్టుపై చేసిన కామెంట్స్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ప్రాజెక్టులపై పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అడ్డగోలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆల్మట్టి ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టు స్టే ఉందని ఆయన గుర్తుచేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపుకు తాము వ్యతిరేకమని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఎత్తు పెంచకుండా అడ్డుకుంటామని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. కోర్టులో వాదనల కోసం సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించామని తెలిపారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో కాంగ్రెస్ హయంలోనే తెలంగాణకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయమే జరిగిందని ఆరోపించారు. కేటీఆర్ తన మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఉత్తమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తాం. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతాం. చిన్న కాళేశ్వరం, కల్వకుర్తిపై కేబినెట్ పరిశీలనకు చర్యలు తీసుకుంటాం అని ఉత్తమ్ తెలిపారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం..

మొదటిపేజీ తరువాయి..

క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారి తరపు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుపు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులూ వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగనుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## అగ్రస్థానంలో ఐఐటీ మద్రాస్

మొదటిపేజీ తరువాయి..

(ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్) 2025 సంవత్సరానికి ప్రకటించింది. ఇంజినీరింగ్‌లో 2016 నుంచి నేటి వరకు అంటే వరుసగా పదేళ్ల పరంపరలో ఐఐటీ మద్రాసే ప్రథమ స్థానంలో నిలిచింది. దేశంలో అత్యంత ఆదరణ పొందుతోన్న కోర్సుల్లో ఇంజినీరింగ్ చదువే ముందు వరుసలో ఉంటోంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రథమ స్థానం దీనిదే. అలాగే దక్షిణ భారతదేశంలోనూ ఇంజినీరింగ్ విద్యార్థులు చదువులకే తొలి ప్రాధాన్యమిస్తున్నారు. ఐఐటీ-జేఈఈ, ఈఏపీసెట్ కోసం పోటీ పడుతోన్న విద్యార్థుల సంఖ్యే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో ఓవరాల్ కేటగిరీ, ఇంజినీరింగ్ ఇలా రెండు విభాగాల్లోనూ ప్రథమ స్థానాన్ని పొందిన ఏకైక సంస్థగా తమిళనాడులోని ఐఐటీ మద్రాస్ గుర్తింపు పొందింది. ఇంజినీరింగ్ అనగానే గుర్తుకువచ్చేవి ముఖ్యంగా ఐఐటీలే. మన దేశంలో ఈ చదువులకు ఇవే ట్రేడ్ మార్కు సంస్థలు చెబుతుంటారు. వీటి తర్వాతి స్థానంలో పాత ఎన్ఐటీలకు కొంత వరకు ప్రాధాన్యం దక్కుతోంది. ఈ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు చోటు పొందుతున్నాయి. మొదటి స్థానానికి పోటీ మాత్రం ఎప్పుడూ ఐఐటీల మధ్యే ఉంటోంది. అందువల్లే టాప్-10లో కనీసం 9 స్థానాలు భారతీయ ఐఐటీలకే దక్కుతున్నాయి. సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఏరోస్పేస్, కెమికల్, ఇంజినీరింగ్ ఫిజిక్స్, మెకానికల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్, నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ బ్రాంచీల్లో నాలుగేళ్ల కోర్సులు ఉన్నాయి. ఇంజినీరింగ్ డిజైన్, ఏరోస్పేస్, బయలాజికల్ విభాగాల్లో ఐదేళ్ల బ్యాచిలర్, మాస్టర్ టెక్నాలజీ కోర్సులను ఈ సంస్థ అందిస్తోంది. సీట్లు ఐఐటీ-జేఈఈతో నింపుతారు.ఈ సంస్థలో ఎంటెక్‌లో బ్రాంచీలవారీ విస్తృత స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ప్రవేశం గేట్((గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్) ప్రతిభతో లభిస్తుంది. ధన, పరిశోధన, వృత్తి అభ్యాసం, వనరులు, సంస్థలో చదివిన విద్యార్థుల ప్రతిభ, సంస్థలో చేరుతోన్న విద్యార్థుల్లో వైవిధ్యం, అకడమిక్, పరిశ్రమలకు చెందిన నిపుణుల దృక్పథం వంటివాటిని పరిగణలోకి తీసుకుని వీటి విలువలను మదింపు చేసి మొత్తం స్కోరు ద్వారా మేటి సంస్థలను ఎంపిక చేశారు. ఇంజినీరింగ్ విషయానికొచ్చేసరికి విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక సంస్థల్లో లభించిన ఉన్నత విద్య అవకాశాలు, విశ్వవిద్యాలయ పరీక్షల్లో ఫలితాలు, పీహెచ్‌డీలో చేరడానికి అర్హత పొందినవారు, ప్లేస్‌మెంట్లు, మధ్యగత జీతం తదితరాంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు.ఐఐటీ హైదరాబాద్ 7, ఎన్ఐటీ వరంగల్ 28, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ 74, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ 38, కేఎల్ యూనివర్సిటీ వడ్డేశ్వరం 35, ఐఐటీ తిరుపతి 57, విజ్ఞాన్ గుంటూరు 80, ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 88, ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్ 91, జేఎన్‌టీయూ హైదరాబాద్ 94 టాప్-100 స్థానాల్లో నిలిచాయి.ఓయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హైదరాబాద్, మహీంద్ర యూనివర్సిటీ హైదరాబాద్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ హైదరాబాద్, అనురాగ్ యూనివర్సిటీ హైదరాబాద్, గీతం విశాఖపట్నం, జేఎన్‌టీయూ కాకినాడ ఉన్నాయి.

## పంచాయతీ కార్యదర్శులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేసింది. మరికాసేపట్లో వారి ఖాతాల్లో జమ కానున్నాయి నిధులు. ఎప్పుడు లేని విధంగా పంచాయతీ కార్యదర్శులకు ఏకకాలంలో రూ. 104 కోట్లు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి..

డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ



ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్' అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

మొదటిపేజీ తరువాయి..

గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. యి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్



వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. ఇలా తెలంగాణ పూల సింగిడి.. ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మరో అరుదైన ఘనత దక్కించుకుంది. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని సోమవారం సరూర్ నగర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్ నగర్ స్టేడియంలో 63 అడుగులు ఎత్తు, 11 అడుగుల వెడల్పు, 7 టన్నుల బరువుతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఆకాశాన్నంటే ఈ 63 అడుగుల మెగా బతుకమ్మ 'అతిపెద్ద బతుకమ్మ'గా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీంతో పాటు బతుకమ్మ మరో ఘనత దక్కించుకుంది. ఈ 63 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు ఒకేసారి ఆడిపాడారు. దీంతో ఒకేసారి ఎక్కువ మంది మహిళలు ఆడిపాడిన తెలంగాణ జానపద నృత్యంగా బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ నమోదు చేసింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు స్వయంగా పరిశీలించి ఈ మేరకు ప్రకటన చేశారు. తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ 2 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం పట్ల మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ..బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని అన్నారు.బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు నిరూపించారన్నారు. ఏ రంగంలోనైనా ముందుడుగు వేస్తామని అన్నారు. ఇంతగొప్ప కార్యక్రమం చేసిన సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బతుకమ్మకు ప్రతిష్ఠాత్మక గిన్నిస్ రికార్డ్ కోసం రెండు నెలలుగా కృషి చేసి కార్యక్రమం విజయవంతం చేసిన అందరికి ఈ సందర్భంగా సీతక్క అభినందలు తెలియజేశారు. సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ వేడుకలకు మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు హాజరై.. స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. థాయ్‌లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ ఒపాల్ సుచత చువాంగ్ పాల్గొని బతుకమ్మను వేడుకలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి అందాల భామలు బతుకమ్మ ఆడారు. ఈ మేరకు మిస్ వరల్డ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కల్చర్ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపింది. కాగా, తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి.. చరిత్ర సృష్టించాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి..

జరుపుకున్నారు. మహిళలు పలు రకాల బత్తుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మ పాటలను పాడి, ఆటలు ఆడారు. అనంతరం కోమటి చెరువు కళకళలాడింది. సంప్రదాయబద్ధంగా తయారైన మహిళలు చెరువు వద్దకు వచ్చి బతుకమ్మ ఆడి పాడారు. బతుకమ్మ సంబరాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బాణాసంచా వెలుగులు జిగేలుమన్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుగుతోంది.



ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేశారు. అమెరికాలోని ఛార్లెట్ నగరంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ, దసరా పండుగలను నిర్వహించారు. చార్లెట్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు సునీల్ కొండ్రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాలో స్థిరపడిన తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.నిజామాబాద్ జిల్లాలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలో మహిళలు రంగురంగుల బతుకమ్మలను పూలతో అందంగా పేర్చి బతుకమ్మలాట ఆడారు. ఇంట్లో పూజలు నిర్వహించి ఇంటి ముందర, వీధుల్లో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటు పాడారు. అనంతరం సమీపంలోని చెరువుల, వాగులు, వంకల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తిమ్మాపూర్ మండలం వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డలు తీరొక్క పూలతో చక్కగా పేర్చిన బతుకమ్మలను గ్రామ శివార్లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ వద్దకు తీసుకెళ్లి అక్కడ ఆడి పాడారు. యువతులు కోలాటం, డిఫరెంట్ స్టెప్స్ తో అలరించారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. బతుకమ్మ సందర్భంగా సిద్ధిపేటలోని దేశ, విదేశాల్లో ఎంతో గొప్పగా ఈ పండుగను చేసుకుంటున్నారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి లభించింది' అని తెలిపారు. బతుకమ్మ పండుగకు సైన్స్ కూడా ఉందని.. ముఖ్యంగా వర్షాకాలంలో చెరువుల్లోకి కొత్త నీరు వచ్చినప్పుడు ఆ నీటిని శుద్ధిపరిచడానికి తంగేడు పువ్వు, గునుగు పువ్వు వంటి వివిధ రకాల పువ్వులు వేసేవాళ్ళని. చెరువు శుభ్రం అవుతుంది' అని మాజీ మంత్రి హరీశ్ రావు వివరించారు. ఇంత గొప్ప సంస్కృతి, సంప్రదాయం తెలంగాణకే దక్కడం ప్రకటించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర అధికారిక పండుగగా చేశారని గుర్తుచేశారు.ఉమ్మడి పాలనలో తెలంగాణ పండుగలకు గుర్తింపు దొరకలేదని మాజీ మంత్రి హరీశ్ రావు వివరించారు. ఇప్పుడు అమెరికా అయినా, లండన్ అయినా, దుబాయ్ అయినా ఎక్కడైనా కావచ్చు. అన్ని దేశాల్లో మన పండుగ గొప్పతనాన్ని తెలిసేలా తెలంగాణ ఆడపడుచులు చేశారని తెలిపారు. ప్రపంచమంతా మన ఆడపడుచులు బతుకమ్మ వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థించినట్లు.. అందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# సాగర్‌కు భారీగా వరదనీరు

## 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

నాగార్జునసాగర్,సెప్టెంబర్29(సాక్ష్యం): ఎగువన కురుస్తోన్న వర్షాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద పోటెత్తింది. సోమవారం రాత్రి సాగర్‌ప్రాజెక్ట్‌కు ఉ ధృతంగా వరద నీరు రావడంతో26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. ప్రాజెక్ట్‌కు 6,25,810 క్యూసెక్కుల ఇన్ ఎ÷–లో వస్తుండగా.. ప్రాజెక్ట్ ఇప్పటికే నిండుకుండలా ఉ ఒడటంతో వచ్చిన నీటిని వచ్చినట్లే కిందకు వదులుతున్నారు అధికారులు. ప్రాజెక్టు



పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం585.20 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 295.010.టీఎంసీల నీరు నిల్వ ఉంది. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. నాగార్జున సాగర్ డ్యాంకు భారీగా వరద పొటెత్తడంతో దిగువ ప్రాంత ప్రజలకు ప్రాజెక్ట్ అధికారులు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం ప్రాజెక్ట్?కు 6 లక్షల ఇన్ ఎ÷–లో వస్తుండగా వరద మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. దిగువ కృష్ణ పరివాహక ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు, పశువుల కాపరులు, సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.


**క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద నోటీసు**

దిగువ సంతకందారు క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ఇది బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ చేయబడింది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇకపై "SARFAESI చట్టం, 2002" అని పిలుస్తారు) నిబంధనల ప్రకారం దాని రిజిస్టర్డ్ ఆఫీస్: W2/14, 1వ అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008 (ఇకపై "CLIX" అని పిలుస్తారు) కలిగి ఉంది మరియు భారతదేశం అంతటా మిలియన్ల కొద్దీ తన కస్టమర్ల అవసరాలను తీర్చడానికి ఆర్థిక సహాయం అందించే వ్యాపారంలో నిమగ్నమై ఉంది, దీని ద్వారా మీకు ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము:-

**రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా: 1. మెస్సర్స్ ఆదిత్య సాత్విక రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ దాని అధికారిక ప్రతినిధి ద్వారా, 2. శ్రీ కట్యూరి రాజీ రెడ్డి, 3. శ్రీమతి రజిత రాణి మ్యాక,** అందరూ - R/O H. నం. 55-4-1048, బీనారం-2, హసన్‌పర్తి, KTS "X" రోడ్స్, వరంగల్-506015, **ఇక్కడ కూడా** : H. NO. 8-12/9, ప్లాట్ నెం. 111/B మరియు 11/A పార్ట్ సర్వే నెం. 212, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గట్కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా. హైదరాబాద్ 501301.

లోన్ A/c నెం. : 00070897400020001 మరియు 00070897400010001, **పొందిన రుణ మొత్తం / తేదీ** : రూ. 53,10,159/- మరియు రూ. 47,89,841/- తేదీ 26.02.2020 మరియు రూ. 9,50,000.00/- తేదీ 28.01.2022, **తేదీ 13(2) నోటీసు** : 18.08.2025, **NPA తేదీ** - 07.08.2025, **డిమాండ్ తేదీ మరియు అమౌంట్ సెక్షన్ 13(2) చట్టం ప్రకారం నోటీసు** : రూ. 97,59,323.95/- 13.08.2025 నాటికి

**తనఖా ఆస్తులు:** వరంగల్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమారం రెవెన్యూ గ్రామం వద్ద సర్వే నెం. 107/H, 109/C, 110/B & 111/D, H. నం. 55-4-409/5, ప్లాట్ నం. 67, 365 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న భూమి, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1500 చదరపు అడుగులు, మొదటి ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1500 చదరపు అడుగులు & రెండవ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1500 చదరపు అడుగులు మరియు సరిహద్దులుగా : ఆస్తి పరంగా సరిహద్దులు - ఉత్తరం: ప్లాట్ నం. 68, దక్షిణం: ప్లాట్ నం. 66, తూర్పు: బస్వా రెడ్డి టౌన్‌షిప్ భూమి, పశ్చిమం: 33' రోడ్డు, ఆస్తి నం. 2 - మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మేడిపల్లి మండలం బోడుప్పల్ గ్రామం మరియు మునిసిపల్ కార్పొరేషన్ వద్ద సర్వే నెం. 212లో ప్లాట్ నెం. 111/B & 111/A భాగంలో, 120 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి, 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిఉన్న H. No. 8-12/9, యొక్క యావత్తు, సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నెం. 112, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 111/A భాగం, పశ్చిమం: ప్లాట్ నెం. 110

ఇంకా కారణాలతో, మీరు డిమాండ్ నోటీసు సేవను తప్పించుకుంటున్నారని మేము విశ్వసిస్తున్నాము, అందుకే ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ. ఈ డిమాండ్ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని, అదనపు వడ్డీ, ఖర్చు, యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో సహా క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెల్లించాలి, లేకుంటే క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధన ప్రకారం అవసరమైన చర్య తీసుకుంటుంది, ఇందులో రుణగ్రహీతల/ల యొక్క ఈ సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సెక్యూర్డ్ ఆస్తులు ఉన్నాయి. అంతేకాకుండా, మీరు పేర్కొన్న చట్టంలోని U/S 13(13) ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం/లీజు ద్వారా లేదా మరే ఇతర మార్గంలో బదిలీ చేయకుండా నిషేధించబడ్డారు. తదుపరి డిమాండ్ నోటీసు జారీ చేయబడదని దయచేసి గమనించండి.

**తేదీ - 30.09.2025, స్థలం - వరంగల్ అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.**


# దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్

మొదటిపేజీ తరువాయి..

అరెస్ట్ చేశారు.ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... 'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే.
వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు.త 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్లలోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు.తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై 3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమీషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు. సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలభై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం



వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ప్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.


ICICI Home Finance | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 47-3-22, గ్రౌండ్ ఫ్లోర్, 5వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం A.P. - 530016.
బ్రాంచ్ ఆఫీస్ : డి.నం: 16-11-20/6/6/1/1, 1వ అంతస్తు, ఎదురుగా. టీవీ టవర్, మలక్‌పేట్, ముసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036.
బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డి.నం: 5-37-155, 4/15 బ్రోడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522002

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] సిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆలా", "ఉన్నది ఉన్నట్లుగా " మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కొరాడ శ్రీనివాసరావు (రుణగ్రహీత) కొరాడ వెంకట లక్ష్మి (సహ రుణగ్రహీత) Lan No. LHVPM00001361595 | ఎల్లమ్మతోట ప్రాంతం GVMC పరిమితులతో, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్- 530020, అల్లీపురం టౌన్ వద్ద సర్వే నెం: 1675లో మున్సిపల్ అసెస్‌మెంట్ నెం: 18150, TP నెం: 13/49 డి.నం: 28-8-1/1తో RCC రూఫ్డ్ కమర్షియల్/ రెసిడెన్షియల్ G+1 బిల్డింగ్ యొక్క యావత్తు. | రూ.38,67,343.00/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 40,00,752/- రూ. 4,00,075/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | భౌతిక స్వాధీనం |
| 2 | మొహమ్మద్ హుస్సేన్ (రుణగ్రహీత) నేహా (సహ-రుణగ్రహీత) Lan No. LHDSK00001551047 & LHDSK00001551048 | మునీరాబాద్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కె వి రంగారెడ్డి తెలంగాణ-50140 వద్ద ఇంటి నంబర్ 2-95 (కొత్తది), (పాత ఇంటి నంబర్ 3-8), అసెస్‌మెంట్ నం. 226, పూర్వీకుల ఆస్తి గ్రామకంఠం భూమి యొక్క యావత్తు. | రూ.32,38,275.70/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 31,59,252/- రూ. 3,15,925/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | వంగల తేజస్విని (రుణగ్రహీత) కథ సుబ్రహ్మణ్యం గౌడ్ (సహ రుణగ్రహీత) Lan No. LHRCD00001579894 | మీర్‌పేట్ ఓల్డ్ గ్రామం బాలాపూర్ రెవెన్యూ కింద మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మండలం రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ తెలంగాణ- 500097 వద్ద సర్వే నెం. 18, బ్లాక్ నెం. 2, ప్లాట్ నెం. 3 సౌత్ పార్ట్‌లోని ఇల్లు. | రూ.40,16,762.00/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 37,02,956/- రూ. 3,70,296/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | సుమన్ రాజానంద్ (రుణగ్రహీత) సరితా పవార్ (సహ రుణగ్రహీత) Lan No. LHSEC00001657404 & LHSEC00001657444 | గుండ్లపోచంపల్లి గ్రామం మరియు GP మేడ్చల్ మల్కాజ్‌గిరి హైదరాబాద్ తెలంగాణ-500050 వద్ద SY నెం. 40, 40/1లోని వాసు శ్రీ సన్‌రైజ్, బ్లాక్-ఎ, ఫ్లాట్ నెం. G07-A, యొక్క యావత్తు. | రూ.61,51,364.36/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 55,28,250/- రూ. 5,52,825/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | బాలరాజు కోటంరాజు (రుణగ్రహీత) బాలరాజు వెంకట లక్ష్మి (సహ రుణగ్రహీత) Lan No. LHGTR00001373619 | డోర్ నం. 15-16-62 దగ్గర, D నం. 160, ప్లాట్ నం. 4, సాయి నగర్ కాలనీ, 4వ లేన్ అగతవరపాడు గ్రామం, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు, జిల్లా, ఆంధ్రప్రదేశ్, గుంటూరు- 522001 | రూ.26,07,252.00/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 27,85,590/- రూ. 2,78,559/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | మాధవరావు పాడింబి (రుణగ్రహీత) సంపూర్ణ కోసూరి (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001283770 | గుంటూరులోని రామాలయం దగ్గర జియావుద్దీన్ నగర్ సైడ్ ఆంధ్రప్రదేశ్ - 531314 వద్ద విఘ్నేశ్వర హైట్స్‌లోని డి. నెం. 15-18-95 దగ్గర ఫ్లాట్ నెం. 402 లోని డి. నెం. 549/B3 యొక్క యావత్తు. | రూ. 22,77,018.00/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 22,78,530/- రూ. 2,27,853/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7 | సింహాద్రి వేణు (రుణగ్రహీత) సింహాద్రి కృష్ణవేణి (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001356567 & LHGTR00001365613 | నరసరావుపేట్ గుంటూరు ఆంధ్రప్రదేశ్-522601 వద్ద శ్రీ నిధి హోమ్స్ ఫ్లాట్ నెం. 109లో గ్రౌండ్ ఫ్లోర్ D నెం. 468/A-A యొక్క యావత్తు. | రూ. 21,10,733.00/- సెప్టెంబర్ 24, 2025 | రూ. 29,64,600/- రూ. 2,96,460/- | అక్టోబర్ 09, 2025 ఉదయం 11.00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 16, 2025 మధ్యాహ్నం 02:00- మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (URL Link https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు మొత్తం బకాయిలను మరింత వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, లేకుంటే ఈ సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
భావి బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ E)ని అక్టోబర్ 15, 2025 సాయంత్రం 04:00 గంటలకు ముందు ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సమర్పించాలి. భావి బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం చేసిన కాపీని అక్టోబర్ 15, 2025 సాయంత్రం 05:00 గంటలకు ముందు సమర్పించాలి. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి " ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ - వేలం" పేరుతో ఉండాలి, ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో చెల్లించాలి.
తనిఖీ, వేలం నిబంధనలు మరియు షరతులు లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 9920807300 నంబర్‌లో సంప్రదించండి.
ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.com/ ని సందర్శించండి.

**తేదీ: సెప్టెంబర్ 30, 2025**
**స్థలం: విశాఖపట్నం, రంగారెడ్డి, హైదరాబాద్, గుంటూరు, మల్కాజిగిరి**
**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106


## గామీణ ప్రాంతాల స్ఫూర్తికి అద్దం పట్టిన మేళా

### మహిళా శక్తి బజార్‌ను సందర్శించిన గవర్నర్ రాజ్‌భవన్‌లో ఘనంగా బతుమ్మ వేడుకలు

హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం): శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. 'మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్లు బాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు.'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉ ద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి' అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు. ఇదిలావుంటే రాజ్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గవర్న జిష్ణుదేవ్ వర్మ,ఆయన సతీమణి సుధావర్మలు హాజరై బతుకమ్మలను తిలకించారు. వారిని అభినందించారు.




**CLIX CAPITAL SERVICES PVT. LTD.** రిజిస్టర్డ్ ఆఫీస్: W2/14, 1వ అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008
"అనుబంధం-IV-A" [నియమం 8(6)కి నిబంధన చూడండి] స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002, రూల్ 8(6)నిబంధనతో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు**
క్రింద పేర్కొన్న విధంగా కింది రుణగ్రహీతలు, గ్యారెంటర్లు మరియు కార్పొరేట్ గ్యారెంటర్ల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌కి బకాయి ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకు క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (CLIX) (సెక్యూర్డ్ క్రెడిటర్లు)కి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న క్రింద వివరించిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటర్, **01.11.2025**న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారెంటర్(లు)కి నోటీసు ఇవ్వబడింది, రిజర్వ్ ధర మరియు డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్ట్ మనీ వరుసగా క్రింద పేర్కొనబడ్డాయి.

| రుణగ్రహీత పేరు, సహ-రుణగ్రహీత/హామీదారు(లు) చిరునామా/లు | ప్రాపర్టీల యజమాని(లు) & వివరణ |
|---|---|
| **1. శ్రీ అభిజిత్ కుంభం తండ్రి అరవింద్ రెడ్డి కుంభం, 2. శ్రీ కుంభం అరవింద రెడ్డి తండ్రి మదన్ మోహన్ రెడ్డి K, 3. శ్రీమతి గంగిడి దిపింటి రెడ్డి భర్త కుంభం అభిజిత్,** అందరి నివాసం H. నం. 16-2-751/55/40, ప్లాట్ నం. 40, Sbh కాలనీ, వెంచర్-2, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా 500059, **ఇక్కడ కూడా :** 1వ అంతస్తు (1-A బేరింగ్ మున్సిపల్ నం. 6-3-902/A/F-3, దిగువ బేస్‌మెంట్‌లో "సెంట్రల్ ప్లాజా" భవనంలో ప్రొమిసెస్ నం. 6-3-902/Aలో ప్లాట్ నం. 9లో, సర్వే నం. 19లో, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ 500082, లోన్ నం. - SHYK120000039229, ( **28.04.2025 తర్వాత నుండి రుణ మొత్తం రియలైజ్ అయ్యే వరకు భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలు)** | తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్, వద్ద సర్వే నంబర్ 19లో, ప్లాట్ నంబర్ 9లోని ఆవరణ నంబర్ 6-3-902/Aలో, "1219 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1వ అంతస్తులో (1-A మున్సిపల్ నం. 6-3-902/A/F-3, 30% సాధారణ ప్రాంతంతో సహా "సెంట్రల్ ప్లాజా" అని పిలువబడే భవనంలో) 35 చదరపు గజాల భూమి యొక్క విభజించబడని వాటాతో పాటు, 2178.50 చదరపు గజాలలో ఒక కారు పార్కింగ్‌తో 120 చదరపు అడుగుల విస్తీర్ణంలో, దిగువ బేస్‌మెంట్‌లో యొక్క యావత్తు మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: మెట్లు, తూర్పు: లాబీ మరియు లిఫ్ట్‌లు, పశ్చిమం: బహిరంగ స్థలం, దక్షిణం: కాంప్లెక్స్‌లో భాగం". **(స్వాధీనం రకం - భౌతిక)** |


| రిజర్వ్ ధర (RP) & EMD & ఇంక్రిమెంటల్ మొత్తం | డిమాండ్ నోటీసు ప్రకారం రికవరీ మొత్తం | ఆస్తి యొక్క ఆన్-సైట్ తనిఖీ తేదీ & సమయం | ఇ-వేలం తేదీ & సమయం |
|---|---|---|---|
| రూ. 68,00,000/-, రూ. 6,80,000/-, రూ. 10,000/- | రూ.72,75,263.88/- 28.04.2025 నాటికి | 30-10-2025 నుండి 31-10-2025 వరకు ఉదయం 10:00 నుండి సాయంత్రం 05:00 వరకు | 01.11.2025 ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు (అపరిమితంగా ఒక్కొక్కటి 5 నిమిషాల పొడిగింపులతో) |

EMD మొత్తాన్ని NEFT/RTGS/నిధుల ద్వారా జమ చేయాలి "Clix Capital Services pvt. Ltd" కు బదిలీ చేయాలి, ఖాతా నం. 341905000665_ICICIBANK_IFSC-ICIC0003419 EMD డిపాజిట్ చేయడానికి మరియు బిడ్ పత్రాలను అప్‌లోడ్ చేయడానికి చివరి తేదీ: 31-10-2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు www.bankeauctions.comలో
చివరి కొనుగోలు ధరలో మిగిలిన 25% EMD మొత్తాన్ని తీసివేసి, తదుపరి పని దినం నాటికి RTGS/NEFT ద్వారా పైన వివరించిన విధంగా Clix యొక్క E-వేలం ఖాతాలో జమ చేయాలి. తుది కొనుగోలులో మిగిలిన 75% వేలం తేదీ నుండి 15 రోజులలోపు పైన పేర్కొన్న అదే E-వేలం ఖాతాలో జమ చేయాలి. విజయవంతం కాని బిడ్డర్లకు EMD తిరిగి చెల్లింపును 5 పని దినాలలోపు బిడ్ ఫారమ్‌లో ఆ బిడ్డర్ పేర్కొన్న ఖాతా నంబర్‌కు మాత్రమే జమ చేయడం జరుగుతుంది
**నిబంధనలు మరియు షరతులు:-** E-వేలం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆలా", "ఉన్నది ఉన్నట్టుగా " మరియు "ఏదయితే ఉందో అది"ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడుతుంది. వేలం క్లిక్స్ ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా www.bankeauctions.com వెబ్ పోర్టల్‌లో నిర్వహించబడుతుంది. బిడ్ పత్రాలు, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు www.bankeauctions.inలో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు వేలంలో ఉంచిన ఆస్తుల యొక్క భారాలు, టైటిల్ మరియు ఆస్తి/ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/బకాయిల గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవాలి, వారి బిడ్‌ను సమర్పించే ముందు, ఈ విషయంలో, E-వేలం ప్రకటన Clix యొక్క ఏదైనా నిబద్ధతను లేదా ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరుస్తుందని భావించబడదు. వేలం ప్రక్రియకు సంబంధించి ఏదైనా సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించిన ఏవైనా వివరాల కోసం దయచేసి +91-7291981124/25/26 మరియు ఈ-మెయిల్ ID - delhi@c1india.com%ని సంప్రదించండి. ఆస్తికి సంబంధించిన ఏవైనా వివరాల కోసం దయచేసి శ్రీ **ఆయుష్ గుప్తా, (M) 9999916811** ని సంప్రదించండి. ఇంగ్లీషులో మరియు హిందీలో ప్రచురించబడిన వేలం నోటీసుల మధ్య ఏదైనా వ్యత్యాసం/అస్థిరత ఉంటే ఇంగ్లీషులో ప్రచురించబడిన నోటీసులోని విషయాలే చెల్లుబాటు అవుతాయని దయచేసి గమనించండి. మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏ విధంగానూ బాధ్యత వహించరు. అమ్మకం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద సూచించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది. చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం **సర్ఫేసీ చట్టం, 2002 కింద నోటీసు**

**స్థలం : హైదరాబాద్, తేదీ : 29.09.2025** **అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.**

## రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ), 29 సెప్టెంబర్: స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,విఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం



చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం, ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే జిల్లాలో (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయడానికి నోడల్ అధికారులు పటిష్టంగా అమలుకు పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గోడలపై రాజకీయ వ్రాతలు, ఫ్లెక్సీలు వంటివి తొలగించాలని నియమావళి ఉల్లంఘున జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, నోడల్ అధికారులు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 సాక్ష్యం న్యూస్: జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల





నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ (193), జడ్పిటిసి(18) స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఆర్వోలు (22) అసిస్టెంట్ ఆర్వోలు (22) లను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, ఎంపిటిసి జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు (1066), ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు, హైదరాబాదు నుండి స్టేట్ ఎలక్షన్ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, (482)గ్రామపంచాయతీ లకు సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం (182) మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు (578) మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు (4110) ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. అనిల్ కుమార్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సంబంధిత అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రకాశంజిల్లాల్లో " తూనికలు కొలతల " శాఖా

# బ్రతికే ఉందా..?



## తూనిక రాళ్లు..కాటాలకు వేయని సీళ్లు..?

- అడ్రస్ లేని అధికారులు..? అడ్డు లేని మోసాలు..!
- మార్కెట్ మోసాల పై పర్యవేక్షణ ఏదీ.?
- విచ్చల విడిగా మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులు..?
- తూకం వేసే మిషన్లల్లో సెట్టింగులు..?
- తూకంలో మోసం చేస్తున్న వ్యాపారులు..!
- కొనుగోలుదారుల జేబులకు చిల్లులు..?
- చట్టం తెలియక అంతా తికమక..!

హత్యలు, దొంగతనాలు, దోపిడీలు,దాడులు జరిగినపుడు తక్షణం స్పందించే తత్వం అంతకంటే తీవ్రమైన సంఘటనలు జరిగినపుడు మాత్రం చాలామందిలో ఉండటం లేదు.అదేదో మనకు పట్టనట్టు వ్యవహరిస్తుంటాం.స్వల్ప విషయాల్లో పట్టింపు లేకపోవడం మిగిలిన విషయాల్లో ఉదాసీనతకు దారితీస్తుంది.దీనికి కారణం ఆయా అంశాల పై సమగ్ర అవగాహన లేదా ఆసక్తి లేకపోవడమే.నకిలీ వైద్యులు,నకిలీ కరెన్సీ నోట్ల పంపిణీ,దేశవ్యతిరేక నేరాలు,సైన్యానికి సంబంధించిన నేరాలు,ప్రజాసంక్షేమాన్ని భంగపరిచే నేరాలు,ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించినవి, ఎన్నికల నేరాలు,అధికారిక ఉత్తర్వులను ఉల్లంఘించడం,అబద్ధపు సాక్ష్యాలు,నాణాలు, స్టాంపులకు సంబంధించిన నేరాలు, తూనికలు-కొలతలకు సంబంధించిన నేరాలు,ప్రజారోగ్య నేరాలు,భయోత్పాతాన్ని కలిగించడం, అనుమానాలు,అవమానాలు వంటి కేసుల గురించి వినడమే తప్ప స్వయంగా స్పందించేది చాలా తక్కువ.ఎన్నికల సమయంలో అభ్యర్థుల ప్రలోభాల పై దృష్టిపెట్టడం..చట్టం దృష్టిలో ఎంత తప్పు చేస్తున్నామో కొంత మందికి స్పృహ ఉండటం లేదు. కల్తీ విషయాన్ని ప్రభుత్వమే చూసుకోవాలనే ధోరణి కొనసాగడం వల్ల కల్తీ మహమ్మారులు ఎక్కువయ్యాయి.పళ్లు,కాయగూరలు,మాంసం, నూనెలు,పప్పులు,గరం మసాలా వంటి నిత్యావసరాల కల్తీకి హద్దేలేకుండా పోయింది. వీటన్నింటికీ సంబంధించి ఎన్నో చట్టాలు,శిక్షలు చాలా స్పష్టంగా ఉన్నా వాటి పై అవగాహన లేకపోవడంతో రోజూ తినే ఆహార పదార్థాల్లో కల్తీని సైతం నిలదీయలేకపోతున్నాం.తూనికలు-కొలతల విషయంలోనూ ఏం కొన్నా అర్ధ కిలో వరకూ తక్కువ ఉంటున్నా,సీల్డు ప్యాకెట్లలో తూకం తక్కువ ఉన్నా ప్రశ్నించలేని స్థితిలో సగటు మనిషి జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం..

ఒంగోలు బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం: ఇందుగలడందు లేదని సందేహం వలదు..ఎందెందు వెదకి చూసినా..అందందేగలదు'అన్నట్టు ప్రకాశం జిల్లాలో ఎక్కడ చూసినా " తూనికలు-కొలతల్లో " " దగా..మోసం " కనిపిస్తూనే ఉన్నాయి.చిన్న కిరాణా కొట్టు మొదలు..పెద్ద పెద్ద బంగారు దుకాణాల వరకూ తూనికల్లో మోసాలకు పాల్పడుతున్నాయి.పాల నుంచి పెట్రోల్ వరకూ కొలతల్లో దగా చేస్తున్నారు.దీనివల్ల సగటు వినియోగదారుడు నిరంతరం మోసపోతూనే ఉన్నాడు.వీటిని నియంత్రించగల వ్యాపారులు చేష్టలుడిగి చూస్తున్నారు.లేనిపోని సాకులు చెబుతూ నామమాత్రంగా దాడులకు చేసి చేతులు దులుపుకుంటున్నారు.నేడు కిరాణా షాప్స్,కూరగాయల మార్కెట్ లల్లో వ్యాపారుల అగడాలకు అడ్డులేకుండా పోయిందని తమ ఇష్టానుసారం తూకం వేసే మిషన్లకు సెట్టింగులు చేసి తీవ్రమైన మోసాలకు పాల్పడి ప్రజలని తీవ్ర నష్టం కల్పిస్తున్నా పట్టించుకునే నాథుడే లేరని..ప్రకాశంజిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పలు కూరగాయాల వ్యాపారులు,చికెన్,మటన్ వ్యాపారులు,చిల్లర దుకాణాలలో పరిస్థితిని గమనించిన్నట్లయితే వినియోగదారుల పరిస్థితి " మారి దారుణంగా " ఉందన్ని సామాజిక మేధావులు వాపోతున్నారు.మొన్న ఒంగోలులో గల సంతలో ఒక వినియోగదారురాలు కిలో టమాటాలు కొని పక్క షాప్ లో తూకం వేసి చూడగా అరకిలోనే ఉన్నాయంటూ,ఈ విషయం పై సదరు వ్యాపారిని నిలదీస్తే దౌర్జన్యానికి ఒడిగడుతున్నారని ఆ మహిళ వినియోగదారురాల పై గొడవకు దిగడంతో ఆమె ఈ విషయం పై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని విచారం వ్యక్తం చేయడం గమనార్హం.ఈలాంటి పలు రకాల నిత్యవసర సరుకుల దుకాణాలలో నిత్యం వినియోగదారులు తూనికలు - కొలతలలో దోపిడికి గురవుతున్నరంటూ పలువురు " సాక్ష్యం " దినపత్రిక ప్రతినిధితో వాపోయారు.అసలు ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది,ప్రజలకు రక్షణగా ఉండి, పలు వ్యాపార,వాణిజ్య సంఘాలలో దళారుల వల్ల జరుగుచున్న మోసాలను అరికట్టి ప్రజలకు అండగా ఉండాల్సిన ఆధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవడమే కాక " దళారి వ్యవస్థ " కు లోంగిపోయి సమాజంనికి పట్టిన " చీడలా మారడం " దురదృష్టకరమని పలువురు వినియోగదారులు అక్రోశం వెళ్ళగక్కారు.ఇది ఇలా ఉంటే పెట్రోల్ బంకుల్లో పరిస్థితి అత్యంత దారణంగా ఉంది.లీటర్ పెట్రోల్ ధర రూ.108 పైగా కాగా బంకుల్లో జరిగే మోసానికి వాహణదారులు తీవ్రంగా మోసపోతున్నా అధికారు చోద్యం చూస్తున్నారు.అసలు వీరు( తూనికలు - కొలతలు శాఖ )తమ విధులను ఎక్కడ నిర్వహిస్తున్నరని,ప్రతిరోజు ఎన్ని వ్యాపార కేంద్రాలు,ఎన్ని పెట్రోల్ బంకులను తనికి చేసి ఏన్ని కేసులు బుక్ చేసారో ప్రజలకు తెలపాలని పలువురు డిమాండ్ చేసారు.ఇలాంటి సమస్యల పై పాలకులు ఎందుకు శ్రద్ద చూపడం లేదని,వారికి ఈ మోసాలు కనిపించడం లేదా..? కాసుల కక్కుర్తితో కళ్ళు మూసుకు పోయయా..?అన్ని మరికొందరు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి " చంద్రబాబు నాయుడు " స్పందించి తూనికల - కొలతల అధికారుల బాధ్యతారాహిత్యం,నిర్లక్ష్యం పైప్రకాశంజిల్లా పరిపాలన యంత్రంగం స్పందించి చట్ట ప్రకారంగా తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ వినియోగదారుల సంఘాల నేతలు వాపోతున్నారు.

## జిల్లా నూతన ఎస్పీ ఫిర్యాదు.. కనిగిరిలో పాస్టర్ ప్రకాశం హత్యకు కుట్ర పై..!

### పాస్టర్ ప్రకాశం నోటిలో మూత్రం పోవడమేమిటి..? సమగ్ర విచారణ చేపట్టనున్న జిల్లా నూతన ఎస్పీ..!

ఒంగోలు బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం: ప్రకాశంజిల్లా కనిగిరి మండలం మాచవరం గ్రామం లోని పాస్టర్ గా పనిచేస్తున్న " కుడుముల ప్రకాశం " పై ఆగస్టు 5,2025, అర్ధరాత్రి రెండు గంటల సమయంలో " కులం పేరు " తో దూషించడమే కాకుండా అతన్ని పై " హత్యాయత్నం " జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ విషయం పై సోమవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన ఎస్పీ " హర్షవర్ధన్‌రాజు " నేతృత్వంలో చేపట్టిన " స్పందన " కార్యక్రమానికి బాధిత కుటుంబం స్వయంగా వెళ్లి ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది.వివరాల్లోకెళ్తే మాచవరం గ్రామంలో తన సొంత స్థలంలో చర్చి నిర్మించుకోవడం జీర్ణించుకోలేక కొంతమంది పాస్టర్ ప్రకాశం పై కక్ష పెట్టుకొని అతనిని అనేక ఇబ్బందులు పెడుతూ,అఖరికీ కులం పేరుతో దూషించి,హత మార్చడానికి పన్నిన పథకం వెలుగులోకి వచ్చింది. అంతేగాక పాస్టర్ ప్రకాశం పై " విచక్షణ రహితం " గా దాడి చేసి," నోటిలో మూత్రం "మరియు " మద్యం పోసి " హింసించిన్నట్లుగా,అంతేగాక తన ఐఫోన్ పగలగొట్టి,బైకును,చర్చి వార్షికోత్సవం కోసం దాచుకున్న 10,000 రూపాయల డబ్బున్న పర్సును ఈ కుట్రలో బొజ్జ బ్రహ్మయ్య,ఐక్యవేదిక నాయకుడు పిసి కేశవరావు,భూతంవారి పల్లి మధు,చీమలదిన్నె గురవమ్మ,చీమలదిన్నె వెంగయ్య,తాళ్లపల్లి కొండమ్మ, తాళ్లపల్లి బాల వెంగయ్య,తాళ్లపల్లి వెంగళరావు,





చీమలదిన్నె సోను,తాళ్లపల్లి గురుబాబు,తాళ్లపల్లి మాలకొండయ్యలతో పాటుగా మరి కొంతమంది పై అనుమనితులుగా భావిస్తూ,తనకు జరిగిన ఈ అమానుష ఘటనను క్షుణ్ణంగా " పాస్టర్ ప్రకాశం " కుటుంబ సభ్యులు కనిగిరి సీ.ఐ మరియు ఎస్.ఐ లకు పలుమార్లు నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి తానే స్వయంగా ఫిర్యాదు చేసిన సంబంధిత పోలీస్ శాఖ అధికారులు " నేనిచ్చిన " ఫిర్యాదులను తీసుకోలేదనీ బాధితుడు,మరియు అతని కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీకి రిటర్న్ గా చేయడం జరిగిందన్నారు.అంతేగాక చీమలదిన్నె గురవమ్మను అడ్డం పెట్టుకొని ఐద్వా మహిళా సంఘాల వారికి, ప్రజా సంఘాల వారికి డబ్బులు ఇచ్చి పాస్టర్ ప్రకాశం పై తప్పుడు ప్రచారం చేయిస్తూ,తప్పుడు కేసులు కట్టమని కనిగిరి పోలీసుల పై నిందితులు ఒత్తిడి తెస్తున్నారనీ బాధితుడు పాస్టర్ ప్రకాశం తెలిపారు.కులం పేరుతో దూషించి,ప్రకాశం హత్యకు కుట్ర పన్నిన వారందరి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పాస్టర్ ప్రకాశం తల్లి కుడుములు విజయమ్మ,సోదరుడు కుడుములు ఆదాము,సోదరుని కుమారుడు కుడుములు ఇమ్మానీలు,సోదరి ఆలీషమ్మ మరియు బంధువులు జిల్లా నూతన ఎస్పీకీ గ్రీవెన్స్ లో కోరినట్లుగా తెలియజేశారు.జరిగినటువంటి సంఘటన పై పోలీస్ శాఖ అధికారుల నేతృత్వంలో జరగనున్న విచారణలో వాస్తవిక అంశాలు బయటపడే అవకాశం ఉందని సామాజిక మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా బోరెల్లి సురేష్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం): బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ( బిఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షులుగా బోరెల్లి సురేష్ ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు., బిఎస్ఎఫ్ 19వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో బోరెల్లి సురేష్ ను బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో విద్యార్థి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న తమను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ బలోపేతానికి అదేవిధంగా విద్యార్థి సమస్యల పైన మహనీయుల ఆశయ సాధనకై అవిశ్రాంతంగా



పనిచేస్తానని అన్నారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులుగా పనిచేసిన నాకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులుగా రాష్ట్ర కన్వీనర్ గా మరియు ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశమిచ్చిన విద్యార్థి సంఘానికి, సంఘ వ్యవస్థాపకులు పిడమర్తి రవి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పుడు బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం పట్ల చాలా ఆనందంగా ఉందని మహనీయుల ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకు వెళ్తానని అన్నారు. త్వరలో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తానని అన్నారు.

## పోయిరావమ్మ ' బతుకమ్మ ' పోయిరావమ్మ ... మముల్ని చల్లంగా చూడవమ్మ

ఖానాపురం సెప్టెంబర్ 29 ( సాక్ష్యం న్యూస్ ) : ప్రకృతిని పూలని ఆరాధించే అరుదైన పండుగ బతుకమ్మను తొమ్మిది



రోజులు మహిళలు ఆట పాటలతో ఆలరించిన బతుకమ్మను పోయిరావమ్మ అంటూ సద్దుల బతుకమ్మను సోమవారం అంగరంగ వైభవంగా గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. తెలంగాణ లో సంస్కృతి



సంప్రదాయాలు ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మను తెలుగింటి ఆడపడుచులు మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తంగేడు, గునుగు పూలు ,బంతిపూలు, చామంతుల తో వంటి రకరకాల పూలను సేకరించి వాటిని రంగురంగుల్లో అమర్చి అందులో గౌరమ్మని ప్రతిష్టించి తమ కోరికలు ఫలించాలని, మాకుటుంబాన్ని ,పిల్లలను,పశు,సిరి సంపదలను కాపాడాలని మహిళలు ఆడిపాడారు. అనంతరం ఖానాపురం గ్రామ శివారులో ని పాఖాల కాలువ నీటిలో బతుకమ్మలను నిమజనం చేశారు. ఖానాపురం మండలంలో పలు గ్రామాలలో ఆయా గ్రామ కార్యదర్శుల సమక్షంలో బతుకమ్మ స్థల వద్ద పలు ఏర్పాట్లు చేశారు. ఎస్ ఐ సిహెచ్ .రఘుపతి అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు. ఖానాపురం మండలంలోని ధర్మరావుపేటలో సద్దుల బతుకమ్మ ఆట స్థలం వద్ద మాద్రాజు వెంకన్న డీజె సౌండ్స్ ను ఏర్పాటు చేసి దాతృత్వాన్ని చాటుకున్నాడు. బతుకమ్మ అంటెనే మహిళలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపే పండుగ .అటువంటి పండుగకు మహిళలలో ఉత్సాహం నింపడానికి మాద్రాజు వెంకన్న స్వంత ఖర్చులతో డీజె సౌండ్స్ ను ఏర్పాటు చేయడం పట్ల పలువురు గ్రామస్థులు ,మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

## నాచారంలో సద్దుల బతుకమ్మ వేడుకలు పాల్గొన్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

ఉప్పల్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం): సద్దుల బతుకమ్మ ను నాచారం డివిజన్ లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వారి



నివాసం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం జరిగింది. అలాగే అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో కలిసి ఆడారు.

## ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మోహీద్ పటేల్



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 29( సాక్షం న్యూస్)** జర్నలిస్ట్ షైక్ ఫయాజ్ ఎంఐఎం అధినేతగా 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ గారికి, నారాయణఖేడ్ ఎంఐఎం ఆధిక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ హైదరాబాదులోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం, దారుస్సలాం లో కలసి పుష్పగుచ్ఛం అందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వంలో నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీని మరింత బలపరచడానికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

– జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు – గూగుల్ మీట్‌లో జిల్లా కలెక్టర్ జిల్లాఎన్నికల అధికారి రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 29 సెప్టెంబర్** స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం అధికారులకు గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ (190), జడ్పిటిసి(21) స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు (26)లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ(190) ఎన్నికల కోసం 91మంది ఆర్వోలను,91 మంది ఏఆర్వో లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసి ,జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి ,(1052), ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. (492)గ్రామపంచాయతీలకు, (4220) పంచాయతీ వార్డులకు, సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం (138) మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు (138) మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు (4220) ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని అధికారులకు సూచించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వగృహంలో బతుకమ్మ వేడుకలు



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.

## మీకు ఓట్లేసి గెలిపిస్తే మమ్ములని పండగపూట పస్తులు ఉంచుతారా

– డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలి – సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి బి మధు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 సాక్ష్యం న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లకు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు అన్నారు మరిపెడ బంగ్లాలో ఎమ్మెల్యే క్యాంపస్ ముందు కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపిస్తే మా కార్మికుల్ని పండుగ రోజు పస్తులు ఉండేటట్లుగా చేశారని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే కార్మికుల్ని పర్మెంటు చేస్తానని చెప్పి మా ఓట్లను దండుకొని ఈరోజు అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేయకపోగా ఇప్పుడు వేతనాలు తగ్గించారు అందరికీ గత 30 సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్కిల్ గెజిట్ ప్రకారం వేతనాలు వేస్తున్నారు కానీ ప్రస్తుతం 2021 జూన్ 15వ తేదీన టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు ఫలితంగా గిరిజన కార్మికుల వేతనాలు నెలకు నాలుగు వేల నుండి 15 వేల వరకు తగ్గుతున్నాయి నాగర్ కర్నూల్ మహబూబాబాద్ ఖమ్మం జిల్లాలో నెలల వేతనాలు తగ్గించి చెల్లించారు ఫలితంగా ఒక్కొక్క వర్కర్ సుమారు 45 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపోయారు దీనిపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు గిరిన సంక్షేమ శాఖ కార్యదర్శి సంబంధిత కలెక్టర్ ఎన్నిసార్లు విన్నవించుకున్నా లాభం లేకపోగా మేము సమ్మెలకు దిగామని వారన్నారు తక్షణమే 2012 జీవోను సంహరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మిట్ చేయాలి మిగతా వారందరికీ నల్లగొండ జిల్లాలో ఇస్తున్న విధంగా టైం స్కేల్ ఇవ్వాలి అవుట్ సోర్సింగ్ విధానం అమలు చేయరాదు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించి పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి అలాగేసమ్మె కాలపు వేతనాలు కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలి మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను డైలీ వేజ్ వర్కర్లుగా నియమించాలి విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలి 12 నెలలకు వేతనాలు దసరా సెలవులు సంక్రాంతి వేసవి సూర్యులకు కూడా వేతనాలు చెల్లించాలి 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూపాయలు ఐదు లక్షల ఇవ్వాలి మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి వేతనంతో కూడిన వారంతపు సెలవులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న డైలీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గుగులోతు రవీందర్ కార్యదర్శి ఎస్కే తాజుద్దీన్ కోశాధికారి కే జితేందర్, వెనక ముత్తయ్య, లింగన్న శోభ మంగమ్మ సురేష్ సోమన్న నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివంపేట మండలంలో బతుకమ్మ వేడుకలు





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. అందులో భాగంగా శివంపేట గ్రామంలో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆడపడుచులు అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

## టీబీ అంతం మనందరి పంతం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.29. (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో దాతల సహకారం తో 29 మంది క్షయ వ్యాధి గ్రాస్థులకు పోషకహర కిట్లను అందించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. శివ అధ్యక్షతన జరిగిన సమావేశం లోజిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడుతూ మంచి ఆహారం తీసుకుంటే టీబీ ని అంతం చెయ్యవచ్చు అని సూచించారు వ్యాధి గ్రాస్తులు పంపిణీ చేసిన ఆహార సక్రమంగా ఉపయోగించుకోవాలని చూచించారు. పేదల ఆరోగ్యం కోసం సమాజ సంక్షేమం కోసం పోషకాహార కిట్లను అందించిన దాతలు మాజీ ఉపసర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఫర్టిలైజర్ అండ్ ఫస్ట్ సైడ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగాల ఉమేష్ యాదవ్ సభ్యులు, గార్ల ఎస్ హెచ్ ఓ ఎస్.కె రిజ్వాన్ పాషా,అల్లా సాంబాశివరావ్ రావూరి వెంకట్రావు ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్సటెంక్షన్ ఆఫీసర్ శ్రీహరి టి బి నోడల్ సూపెర్వైసోర్ జె వి ఆర్ అచ్చు నవీన్ కుమార్ సుబర్వైసోర్స్ జ్యోతి, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రేమ్ కుమార్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ జయరాం, పి పి యం కోఆర్డినేటర్ అశోక్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.

## డీఎస్పీగా ప్రజల మన్ననలు పొందాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 సాక్ష్యం న్యూస్** కొత్తగా డీ ఎస్పీకి ఎంపికైన జాటో విజయం ప్రజల మన్ననలు పొందాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆకాంక్షించారు. మరిపెడ మండలంలోని బీచ్ రాజు పల్లి లో గ్రూప్ వన్ పరీక్షలో డిఎస్పీగా సెలెక్ట్ అయిన జాటోతు విజయ్, నవీన్ రావు ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఎస్పీ శిక్షణ అనంతరం ప్రజలకు రక్షణగా, న్యాయబద్ధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసీ గుడిపూడి మంజుల, జాటోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో బెల్లం కాఫీ అండ్ టీ సెంటర్ ప్రారంభం



**ఖానాపురం సెప్టెంబర్ 29 ( సాక్ష్యం న్యూస్) :** ఖానాపురం మండల కేంద్రంలోని మండల కార్యాలయం రోడ్డులో సోమవారం రుచి వారి బెల్లం కాఫీ అండ్ టీ సెంటర్ ను నర్సంపేట మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర జగన్ రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందుగా వేదపండితులు నాగరాజు చార్యుల మంత్రోచ్ఛణల నడుమ ప్రొప్రైటర్ శివరాత్రి వంశీ – ఐశ్వర్య దంపతులు సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంతో చేసిన టీ ,కాఫి సేవించడ వల్ల జీర్ణ సంబందిత వ్యాధులు దరిచేరవని, షుగర్ ఉన్న వ్యక్తులు సేవించిన ప్రయోజనకారిగా పనిచేస్తుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖానాపురం మండల అధ్యక్షులు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు ,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, వేములపల్లి వెంకట్ ప్రసాద్ రావు ,మండవ ప్రసాద్, సాగర్ రావు, ముస్తఫా, గుజ్జ మాధవరావు, మారబోయిన రాములు, కాంగ్రెస్ పార్టీ మనుబోతుల గడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ కమాలుద్దీన్, టీస్టాల్ ఓనర్ తల్లిదండ్రులు శివరాత్రి యాకయ్య – ఎలెంద్ర దంపతులు, శివరాత్రి వెంకన్న-జయమ్మ దంపతులు, బొంత శ్రీన, బొంత కుమార్ ,బోదాసు ఉపేందం‌ట, గోవింద్ కుమారస్వామి ఆబోతు రవి, ఖానాపురం ఆటో యూనియన్ తరపున రంగు కుమార్, జటంగి నాగరాజు, మడత బిక్షపతి ఓర్సు రవి, వల్లెపు శ్రీను ఓర్సు పరుశురాం, ఓర్సు కృష్ణ, బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం లాలాపేట ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం)...** సద్దుల బతుకమ్మ సంబరాలను లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్ తక్షశిల స్కూల్లో మహిళలు,అమ్మాయిలు పెద్ద సంఖ్యలో వచ్చి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటకు నృత్యం చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం లాలాపేట్ గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా, అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు, కోశాధికారి ఎనిశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులు కృష్ణ కాపర్తి ఇంద్రయ్య, ఎం రవి ప్రకాష్, ఈ. వెంకటేశం, గంప నగేష్,బస్తు శ్రీను తో పాటు లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మి, కోశాధికారి తొడుపు నూరి స్వాతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తార్నాక నాగార్జున నగర్‌లో బతుకమ్మ ఆడిన నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం)** ....గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్‌లోని నాగార్జున నగర్ కమిటీ హాల్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆట పోటీల్లో స్వయంగా పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబిస్తుందని, మహిళల సమగ్ర అభివృద్ధికి ఈ పండుగ ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం రాష్ట్ర సంస్కృతిని దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిలిపేలా చేస్తుందని తెలిపారు. అలాగే, మహిళల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, ముఖ్యంగా మహిళా సంఘాల బలపర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించేందుకు జిహెచ్ఎంసి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆర్బిఐ కాలనీ సమతా నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం).....** ఆర్బిఐ కాలనీ సమతా నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు చిన్నారులు బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా బతుకమ్మలను తీర్థ శ్రీ, మహతి అమ్మాయిలు తయారుచేసిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి.

## సరవస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

### ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

విజయవాడ,సెప్టెంబర్29(సాక్ష్యం): ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

తిరుమల,సెప్టెంబర్29(సాక్ష్యం): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన



హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,

## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

### షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు
### 71 రోజుల తరవాత దక్కిన ఊరట

విజయవాడ,సెప్టెంబర్29(సాక్ష్యం: లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరులతో బెయిల్ మంజూరు చేసింది. వారంలో రెండు రోజులు ఏసీబీ కోర్టుకు హాజరుకావాలనే కండీషన్ కింద బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. 71 రోజులు జైలులో ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయటానికి మధ్యంతర బెయిల్ ఇచ్చింది కోర్టు. ఆ తర్వాత ఆయన మళ్లీ జైలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో 2025, జూలై 19వ తేదీన విజయవాడలోని సిట్ ఆఫీసుకు విచారణ కోసం వచ్చారు. ఏడు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత.. సరైన సమాధాలు చెప్పలేదని.. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయంటూ అరెస్ట్ చేశారు అధికారులు. అక్కడి నుంచి కోర్టులో హాజరుపరిచి.. ఆ తర్వాత రిమాండ్ కింద రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు అధికారులు. పలుసార్లు బెయిల్ పిటీషన్ డిస్మస్ అయ్యింది. ఛార్జిషీటు ఇంకా దాఖలు చేయకపోవటంతో ఏసీబీ కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చింది. మంగళవారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది.

# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

### వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి
### టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం
### మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(సాక్ష్యం: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏబీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన



చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుం టున్నారని మాధవ్ వెల్లడించారు. ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

# గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

### ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయవాడ,సెప్టెంబర్29(సాక్ష్యం: గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు.

ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు.




ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

## నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

### చంద్రబాబు 15 ఏళ్ల పదవిలో ఏం చేశారు
### మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం

అమరావతి,సెప్టెంబర్29(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉ



ద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

## వైసిపి డిజిటిల్ బుక్‌లో సొంత నేతలపైనే ఫిర్యాదులు

### విడుదల రజనిపై ఫిర్యాదు చేసిన నేతలు

అమరావతి,సెప్టెంబర్29(సాక్ష్యం: వైసీపీ కొత్తగా తెచ్చిన 'డిజిటల్ బుక్' యాప్‌లో ఆ పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. మాజీ మంత్రి విడదల రజినిపై తాజాగా ఫిర్యాదు అందింది. విడదల రజినిపై నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం ఫిర్యాదు చేశారు. 2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, తన ఇంటిపై రజిని దాడి చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ మంత్రి రజినిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సొంత డిజిటల్ బుక్ యాప్‌లో ఫిర్యాదు అందడంపై వైసీపీలో కలకలం రేపింది. '2022లో చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజిని దాడి చేయించారు. మాజీ మంత్రిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్‌కి డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశా. ఈ ఫిర్యాదుపై నాకు న్యాయం చేస్తే జగన్ చెప్పినట్లు వైసీపీ కార్యకర్తలకూ న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది' అని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌లో మాజీ మంత్రిపై ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చిన టికెట్‌ను సుబ్రహ్మణ్యం మీడియాకు చూపించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వైసీపీ కార్యకర్తల కోసం 'డిజిటల్ బుక్' వెబ్ సైట్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో యాప్‌ను లాంచ్ చేశారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష అని జగన్ చెప్పారు. 'రెడ్ బుక్' గురించి మాట్లాడుతున్న వారికి 'డిజిటల్ బుక్' సమాధానం అని పేరొన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా శిక్ష పడేలా చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మాజీ మంత్రి పైనే ఫిర్యాదు అందడంతో వైసీపీలో కలకలం రేపింది.

# సద్దుల బతుకమ్మ వేడుకలు: పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

హైదరాబాద్,సెప్టెంబర్29(సాక్ష్యం): సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్గంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరంగల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం



ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి– అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి– జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్త్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు.

## నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ఎన్నిక



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం)....**ఓయూ...నాచారం ఓయూ (ఎలక్ట్రానిక్) ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నీ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు నరసింహ రాజు (సాక్షి) అధ్యక్షులు గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, పనింద్ర చారి, కోశాధికారి ఫిరోజ్, కార్యదర్శి జాఫర్ తో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.ం

## తెలంగాణాకు తొలి అమృత్ భారత్ రైలు వచ్చేసింది

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 ( సాక్ష్యం)** భారతదేశంలో రైల్వే విస్తరణకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం వరుసగా అనేక రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేస్తూ, కొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రయాణికులకు సౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా బీహార్ నుండి ఏడు కొత్త రైళ్లను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ జెండా ఊపి ప్రారంభించారు. అందులో తెలంగాణా రాష్ట్రానికి ఒక అమృత్ భారత్ రానుంది.

**ముజఫర్ పూర్ చర్లపల్లి అమృత్ భారత్ ప్రారంభించిన రైల్వే**



మంత్రి మూడు అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైలు తో పాటు, నాలుగు ప్యాసింజర్ సర్వీసులను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పాట్నా జంక్షన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వాసులకు ఉపయోగపడేలా ముజఫర్ పూర్ చర్లపల్లి వరకు అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభించారు. దక్షిణ భారతదేశానికి అనుసంధానం చేసే మొట్టమొదటి అమృత్ భారత్ రైలు. అజ్మీర్ సమీపంలో దర్భంగా నుండి మదర్ జంక్షన్ వరకు మరో అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్, ఢిల్లీలోని చాప్రా నుండి ఆనంద్ విహార్ టెర్మినల్ వరకు ఇంకొక అమృత్ భారత్ ఎక్ ప్రెస్ ను ప్రారంభించారు. ముఖ్యంగా ముజఫర్ పూర్ నుండి చర్లపల్లికి నడిచే అమృత్ భారత్ రైలు దక్షిణ భారతదేశానికి అనుసంధానం చేసే మొట్టమొదటి అమృత్ భారత్ రైలు అవుతుంది. ముజఫర్ పూర్ చర్లపల్లి అమృత్ భారత్ రూట్ ఇదే హైదరాబాద్ నుండి పాట్నా, గయ తదితర ప్రాంతాలకు వెళ్ళే వారికోసం ఈ రైలు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఉత్తర, దక్షిణ భారతదేశాల యొక్క కనెక్టివిటీని బలోపేతం చేయడానికి ఈ రైలు దోహదం చేస్తుంది. ఈ రైలు కాజీపేట, పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, నాగపూర్, గొండియా, దుర్గ్, రాయపూర్, బిలాస్పూర్, ఝార్సుగూడ, హతియా, రాంచీ, పరస్నాథ్, కోడ్మెరా, గయాజి, జహీరాబాద్ పాట్నా తదితర ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించనుంది.

## ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాలు

– ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యుడు జాటోత్ రామచంద్రనాయక్





**సెప్టెంబర్ 29 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణములో బాలాజీ యువసేన ఆధ్వర్యమున సోమవారము ఏర్పాటు చేసిన కార్యక్రమములో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మరియు వారి సతీమణి డాక్టర్ ప్రమీల రామచంద్రనాయక్ లు ప్రత్యేక ఆకర్షణగా మహిళలతో బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామములోని మహిళలందరూ రంగు రంగుల పువ్వులతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మలను పేర్చుకుని కులమతాలకు అతీతంగా బతుకమ్మ సంబురాలు డీజే సౌండ్, రంగు రంగుల విద్యుత్ కాంతులనడుమ చిన్న,పెద్దా తేడా లేకుండా ఆనందంగా కోలాటాలు, గుజరాతీ గర్బా ఆటలతో ఘనంగా నవరాత్రుల సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ పిల్లల రాజు, పోలీస్ సిబ్బంది తగు చర్యలు చేపట్టినారు. అదేవిధంగా గ్రామ పంచాయితీ సిబ్బంది,పారిశుద్ధ కార్మికులు ఎంతగానో శ్రమించి కార్యక్రమానికి సహకరించారు. ఈసారి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయని దీనిలో గల ఆంతర్యం ఏమిటో అని గ్రామ ప్రజలు మహిళలు చెవులు కొరుక్కుంటున్నారు. ఈ కార్యక్రమములో పలు నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఖేడ్ నూతన ఎస్సైగా రాసుల శ్రీశైలం బాధ్యతల స్వీకారణ



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 29( సాక్షం న్యూస్ )** జర్నలిస్ట్ షైక్ ఫయాజ్ నారాయణఖేడ్ నూతన ఎస్సైగా రాసుల శ్రీశైలం సోమవారం బాధ్యతలు స్వీకరించరు, నారాయణఖేడ్ లో పనిచేసిన విద్య చరణ్ రెడ్డి పటాన్చెరు పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లగా పటాన్చెరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీశైలం నారాయణఖేడ్ కు బదిలీపై వచ్చారు, ఇది ఇలా ఉండగా రాసుల శ్రీశైలం ఇంతకుముందు నారాయణఖేడ్ ఎస్సై గా పనిచేసి పటాన్చెరు కు బదిలీ పై వెళ్ళాడు.

## ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం

– సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 29 (సాక్ష్యం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరికీ సత్వర న్యాయాన్ని అందించడమే కాకుండా బడుగు బలిసిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మంద సంగీతరావుకు మంజూరైన రూ,,28,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్ రెడ్డి, బంగారా కృష్ణారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మంద రమేష్, మచ్చ నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఓయూలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు రాసిన పుస్తకం ఆవిష్కరణ



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సాక్ష్యం)** ఇస్సా – ఇజ్జత్ – హుకుమత్ (వాటా, ఆత్మగౌరవం, అధికారం) అనే బీసీ రాజ్యాధికార సిద్ధాంతం పైన టి. చిరంజీవులు (రిటైర్డ్ ఐఏఎస్) రాసిన విలువైన గ్రంథాన్ని సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ వేదికగా జరిగినది. ఈ సందర్భంగా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ, బీసీ సమాజం తమ వాటా, ఆత్మగౌరవం, అధికారం సాధించడానికి ఈ సిద్ధాంత గ్రంథం మార్గదర్శకంగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు ఇది ప్రేరణ కలిగించే గ్రంథమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపకులు, మేధావులు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని, బీసీ రాజ్యాధికార సిద్ధాంతం గ్రంథం గురించి మరియు ఈ గ్రంథంలో వివరించిన బీసీలు ఏ విధంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక వెనుక వాడుతనానికి గురవుతున్నారో వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం సాధించడానికి ఈ గ్రంథం ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. "ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు పేర్ల బాలు, నామ సైదులు, వెంబటి సురేష్, గౌతమ్, వెంబటి అభిలాష్, నరేష్, సురేష్, నవీన్, శేఖర్, చందు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం పుణ్యకార్యం

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు



**కోదాడ సెప్టెంబర్ 29బీ (సాక్ష్యం)** అన్నదానం పుణ్యకార్యమని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ ఐదవ వీధిలో విగ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అనంతరం బతుకమ్మ వేడుకల్లో స్థానికులతో కలిసి కోలాట ప్రదర్శనలో పాల్గొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా గౌరమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బతుకమ్మ వేడుకలకు అన్ని విధాలుగా సహకరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తుముల సాయికుమార్, శ్రీ లోజు కృష్ణ చారి, దేవరపల్లి వెంకటరామిరెడ్డి, లంకెల శ్రీనివాస్ రెడ్డి, ఆత్మూరి కొండల్, మహేష్ రెడ్డి,వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, సతీష్ రెడ్డి, చిత్తలూరు శివయ్య, అగ్గడి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

మాజీ సర్పంచ్లు ఎర్నేని వెంకటరత్నం బాబు, కుసుమ దంపతులు



**కోదాడ సెప్టెంబర్ 29 (సాక్ష్యం)** బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం అని కోదాడ మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు కుసుమ దంపతులు అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో బతుకమ్మ సంబరాల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలనే దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదన్నారు. మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని గోపిరెడ్డి నగర్ బంగారు బతుకమ్మ కమిటీ అంబరాన్ని అంటే సంబరాలతో బతుకమ్మ పండుగ నిర్వహించడం అభినందనీయం అన్నారు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తవరపు పాండురంగారావు ముత్తి నేని సైదేశ్వరరావు నూనె సులోచనం, అంజన్ గౌడ్, ఉప్పగల్ల శ్రీను,వెంకటాచారి గంధం పాండు సాతులూరి గురవయ్య, బంగారు బతుకమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మిత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





**చౌటుప్పల్ సెప్టెంబర్ 29 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రిహౌఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుర్గమ్మ సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నాతోటి ప్రారంభించిన ఉత్సాహ కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు పాలకూర్ల మహేష్, బాలరాజు, టి రవి, పాలకూర రమేష్, ఎండి అమీద్, జమల్ పూర్ సాయి, సునీల్, అభి,వంశీ, రవితేజ, పాశం మణిదీప్, ఉత్తేజ్, యశ్వంత్, వికాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ సెప్టెంబర్ 29 (సాక్ష్యం)** రైతుల సంక్షేమమే కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్యం అని చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ సంఘం కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు అందజేయడంలో సహకార సంఘం అగ్రస్థానంలో ఉందన్నారు. పాలకవర్గం సహకారంతో నేడు సూర్యాపేట జిల్లాలోని అత్యంత బలోపేతమైన వ్యవసాయ సహకార సంఘం గా ఉందన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులు సహజమైన మరణం పొందిన వారికి సంఘం నిధుల నుండి 5000 రూపాయలు తక్షణ సహాయం అందజేయడానికి తీర్మానించినట్లు పేర్కొన్నారు సహకార సంఘం ద్వారా రైతులకు పశు పోషణకు అవసరమైన దుకాణాల ఏర్పాటుకు తీర్మానించినట్లు పేర్కొన్నారు బాలాజీ నగర్ శ్రీరంగపురం గ్రామాల్లో స్థల సేకరణ జరిపి కోదాడ పీఏసీఎస్ ఆధ్వర్యంలో స్టాక్ పాయింట్లు నిర్మించేందుకు తీర్మానించినట్లు తెలిపారు ఈ సమావేశంలోబుడిగ%శీ% నరేష్ కుమార్, రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, డైరెక్టర్ లు శెట్టి శ్రీనివాస్ , ప్రభాకర్ రావు కాసాని రమాదేవి సోంపొంగు పార్వతి గోబ్రా నాయక్ శ్రీరామ్ శెట్టి వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు రైతు పాల్గొన్నారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం



**కోదాడ సెప్టెంబర్ 29 (సాక్ష్యం)** కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో కిందిబజార్ శ్రీవీరాంజనేయ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు గౌడ్ హాజరై అన్నదానం ప్రారంభించి మాట్లాడారు. అన్నీదానాలకన్న అన్నదానం మిన్న అని అన్నారు. అలాగే ఈ మహా అన్నదాన కార్యక్రమానికి తనవంతుగా 10,116/– మరియు 600 లడ్డులు విరాళంగా ఇవ్వడం జరిగింది ఇట్టి అన్నదాన కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బాలేబోయిన పాపారావు మరియు అప్పారావు అభిమానులు బాలేబోయిన నరేష్ పెద్ద గౌడ్ బాలేబోయిన నరేష్ మిల్క్ బాలేబోయిన శ్రీకాంత్, బాలేబోయిన నాగరాజు, రావుల నరేష్ మరియు శ్రీ వీరంజనేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సాక్ష్యం

రాష్ట్రీయం

హైదరాబాద్
మంగళవారం 30 సెప్టెంబర్ 2025



# సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు



**కౌడిపల్లి (సాక్ష్యం) సెప్టెంబర్29** రాయిలాపూర్ గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వెళ్ళే దారిలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ కుర్మ శేఖులు తన సొంత ఖర్చులతో చెరువు కట్టమీద ఉన్నటువంటి ముళ్ళపోదలు, చెత్తాచెదారాన్ని డోజర్ బండితో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరిగుంతంలో సద్దుల బతుకమ్మ వేడుకలు



**కొల్చారం (సాక్ష్యం) సెప్టెంబర్ 29 :** తెలంగాణ రాష్ట్రానికి సొంతమైన రంగురంగుల పండుగ బతుకమ్మ మన ఉనికికి మూలం ప్రకృతి, సకల చరాచర సాధనకు జన్మనిచ్చింది ప్రకృతి. ఆ ప్రకృతి సంపూర్ణ ఆరాధనే బతుకమ్మ పండుగ వేడుక. ఈ పండుగ ఒక ఉత్సాహం ఉల్లాసమే కాదు సంఘజీవన తత్వికతకు నిదర్శనం, స్నేహ మాధుర్యాలకు ప్రతీక పుడమి తల్లి గొప్పతనాన్ని తెలిపే పండుగ ప్రకృతిని ఆరాధించేందుకు ఈ పండుగ వేదికగా నిలుస్తుంది. అన్నింటికంటే ప్రత్యేకమైనది ఈ పండుగలో స్త్రీలందరూ కలసి పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడుతూ ఆనందోత్సాహాలతో గడుపుతారు. 9 రోజులపాటు జరుపుకునే ఈ సంబరాలలో మహిళల ఆనందం అంబరాన్ని తాకుతుంది. రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి సంతోషంగా జరుపుకుంటారు. మండలంలోని వరిగుంతం గ్రామంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. స్త్రీలు ఎలాంటి అర మరికలు ఆర్థిక కులాంతరాల తేడాల్లేకుండా కలసి నిర్వహించుకున్నారు.

# వృద్ధులకు నిత్యాన్నదానం

– మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి (సాక్ష్యం) సెప్టెంబర్ 29** వృద్ధాప్యంలో ఉన్న వారు చివరి రోజుల్లో నానా ఇబ్బందులు పడుతుంటారు. అందరూ ఉన్నా కాస్తంత అన్నం కోసం ఎదురుచూసే వృద్ధులు ఎందరో ఉన్నారు. ఇక వాళ్లకుంటూ ఎవరూ లేని వృద్ధుల బాధలను చెప్పలేం. అలాంటి వారి గురించి ఆలోచించే వ్యక్తి వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి. ప్రతిరోజు సమయానికి వారి కడుపు నింపుతూ, వాళ్ల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నాడు. రోజూ గ్రామంలో ఎవరూ లేని, కుటుంబ ఆదరణకు నోచుకోని సుమారు 30 మంది వృద్ధులకు స్వయంగా తన ఇంట్లోనే భోజనం ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. కుల మతాల పట్టింపులు లేకుండా అవసరమైన వారందరికీ భోజనాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామంలోని 30 మంది వృద్ధులకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు, ఆర్థికంగా వెనకబడిన వారికి సేవ చేయాలనే ఆశయంతో సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**రేగోడ్ (సాక్ష్యం) సెప్టెంబర్ 29:** రేగోడ్ మండల కేంద్రంలోని రేగోడ్ గ్రామంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు ప్రతి వాడ వాడలో సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు అలాగే తొమ్మిది రోజులు ప్రతిరోజు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈరోజు చివరి రోజు సద్దుల బతుకమ్మ దీనిని పెద్ద బతుకమ్మ అని కూడా అనడం జరుగుతుంది. ఆడపడుచులు భారీ ఎత్తున బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో చిందులతో రేగోడు గ్రామంలో అందరూ పాల్గొనడం జరిగింది ఈ యొక్క గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







**కౌడిపల్లి (సాక్ష్యం) సెప్టెంబర్29** మండల పరిధిలోని వెల్మకన్న ,కొట్టాల లింగంపల్లి కంచనపల్లి,భుర్గుగడ్డ ,పాంపల్లి,సదాశివపల్లి, భుజరం పేట, కుకుట్లపల్లి,మూట్రాజ్ పల్లి , రాజీ పేట,వెంకటాపూర్ ఆర్ , తునికి , వెంకట్రావు పెట్, తో పాటు వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకల హడావిడి కనిపించింది తీరొక్క పువ్వులతో అందంగా అలంకరించిన బతుకమ్మలను సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు గ్రామంలోని ప్రధాన వీధుల్లో బతుకమ్మ ఘాట్ల వద్ద బతుకమ్మ లను పెట్టి బతుకమ్మ ఆటలు ఆడారు. యువతి యువతులు కోలాటం ఆటలతో సందడి చేశారు. అనంతరం గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు మహిళలు యువకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య – అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో





**సంగారెడ్డి, సెప్టెంబర్ 29, (సాక్ష్యం)** అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు – జిల్లాలో 1,88,895 మంది 0–5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ,పట్టణాలలో టాం టామ్ ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోరియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల , కలెక్టర్ కు తెలిపారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు . అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు , సి డి పి ఓ లు అందరూ టీకా శిక్షణలు , పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు .జిల్లా లోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్, ఐఎంఏ, జిహెచ్‌ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాములయ్యే ల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి, డి డబ్ల్యు ఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కౌడిపల్లి (సాక్ష్యం) సెప్టెంబర్ 29** మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు.అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు ఎంపీ ఓ కరిముల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా గొప్పది

– సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత







**కొల్చారం (సాక్ష్యం)** దానాలన్నిటిలో అన్నదానం మహా గొప్పదని భవాని కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, కోశాధికారి సంగమేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారం లోని శివాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన మాత దుర్గా భవాని సరస్వతి మాతా అవతారం లొ భక్తులకు దర్శనం ఇచ్చింది. మండపం సన్నిధి శివాలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్షర బ్యాసం చేపట్టారు. దాతలు చౌరి గారి నాగభూషణం, చౌరి గారి పెద్ద కిషన్, పాంద్ర వెంకటేష్, తిమ్మాన్న గారి సురేష్, తెనుగు మహేందర్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, నింగోళ్ల పెద్ద రాజు, ర్యాగల్ల ఆనంద్, పాల్వంచ రాజేందర్ గౌడ్, తెనుగు శేఖర్ లు సహకరించగా అన్నదాన వితరణ విజయవంతమైంది. భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై దుర్గామాతను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనీ ప్రసాదాన్ని స్వీకరించారు. మాల ధారణ చేసిన భక్తులు, కమిటీ సభ్యులు వడ్ల ప్రభాకర్,చౌరి గారి చిన్న రాములు, పట్లూరి నర్సింలు,నింగోళ్ల చెన్నయ్య, బొజ్జ వెంకటరమణ, భాస్కర్, ఆకుల సిద్దిరాములు, కుమ్మరి నాగరాజు, అశోక్ గౌడ్,మనోహర్, శివకుమార్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, తమ్మలి సంతోష్, టి. ఆంజనేయులు దేవన్నగారి ప్రశాంత్, ఎండుగుల కృష్ణ, పెద్దాపురం రమేష్, సత్యం,అశోక్, సంజీవ్ రావు,అఖిల్, రామానుజం, దశరథం, సాకేత్, రామానుజం, నవీన్, సాయి కుమార్, అరుణ్,దశరథం, అఖిల్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ సహకారం అభినందనీయం

– తాళ్ల సింగారం కొత్తపేట కాలనీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

– చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్ రాంరెడ్డి










**చౌటుప్పల్ సెప్టెంబర్ 29( సాక్ష్యం )** చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ పరిసర గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్ రాంరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారం కొత్తపేట కాలనీలో దివిస్ పరిశ్రమ సహకారంతో రూ. 5. 36లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ గుత్త వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు త్రాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొత్తపేట కాలనీ వాసుల త్రాగునీటి కొనుగోలు చేసే సమస్య తీరిందన్నారు. ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, నాయకులు గుత్తా శ్రీధర్ రెడ్డి, మారుపాక నర్సింహా గౌడ్, కొసనమ రాంరెడ్డి, బొంగు మల్లేష్, మండారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, మారుపాక సత్తయ్య, మారుపాక స్వామి, మారుపాక జంగయ్య, కొండాపురం గణేష్, దొనకొండ నర్సింహా, బండమీద వెంకటేష్, నల్ల గణేష్, కోతి శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, పోలేపల్లి ముత్తయ్య, బత్తుల అంజయ్య, సంకబుడ్డి ఐలయ్య, మారుపాక గణేష్, పెద్దగొని నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రోఫీని తిరస్కరించిన భారత ఆటగాళ్లు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే ఆటగాళ్లు డగౌట్‌కు వెళ్లిపోయారు. భారత్ ట్రోఫీని తిరస్కరించినట్లు ప్రెజెంటేటర్ ప్రకటించారు. దీంతో గ్రౌండ్‌లో ఉన్న ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. టీమిండియా ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు. ఈ ఊహించని సంఘటనతో దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భారత జట్టు ఈ విజయంతో 21 కోట్ల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించడంతో బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. అదే సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా తమ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఈ టోర్నమెంట్‌లో.. మొదటి నుంచి వాతావరణం వేడిగా ఉంది. అంతకుముందు జరగాల్సిన ట్రోఫీ ఫోటో షూట్‌కు కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. టోర్నమెంట్‌లో లీగ్, సూపర్ ఫోర్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోలేదు.

ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి తొమ్మిదోసారి ఆసియా కప్ గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. 13 ఓవర్లలో 113/1 స్కోరుతో బలంగా కనిపించింది. కానీ భారత స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. పాకిస్థాన్ కేవలం 33 పరుగులలో 9 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో సహా మొత్తం నాలుగు వికెట్లు తీసి పాకిస్థాన్‌ను కుప్పకూల్చాడు. బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి ఒక్కొక్కరు రెండు వికెట్లు తీశారు. భారత్ 147 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ షురూ చేసింది. కానీ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ అద్భుతంగా ఆడి 51 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్, శివమ్ దూబేతో కలిసి ముఖ్యమైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించాడు. చివర్లో రింకూ సింగ్ బౌండరీతో ఒక బంతి మిగిలి ఉండగానే భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

# అత్యంత ఒడిదుడుకులతో సాగిన తిలక్ వర్మ కెరీర్

నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. పహల్గాం ఉగ్రదాడిలో భారతీయ వనితల తిలకాన్ని పాక్ ఉగ్రమూక తుడిచేస్తే..ఆసియా కప్ 2025 టోర్నీ ఫైనల్లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ తెలుగు తేజం భారత్‌కు విజయ తిలకాన్ని దిద్దాడు. అయితే ఈ మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా వేదికగా ఓ మాట బాగా వైరల్ అయ్యింది.పాకిస్థాన్ జట్టు అభిషేక్ శర్మ కోసం బాగా ప్రిపేర్ అయ్యి ఔట్ చేస్తే.. ఔటాఫ్ సిలబస్‌లా తిలక్ వర్మ దూసుకొచ్చి విజయాన్ని అందించాడు. పాక్ మాజీ క్రికెటర్లు సైతం అభిషేక్ శర్మను ఔట్ చేస్తే మ్యాచ్ గెలిచినట్లేనని పాక్ ఆటగాళ్లకు నూరిపోసారు. అలానే అభిషేక్ శర్మను ఔట్ చేసిన అనంతరం పాకిస్థాన్ సంబరాలు చేసుకుంది. కానీ తిలక్ వర్మ మాత్రం చివరి వరకు నిలబడి.. పాక్ ఆశలను గల్లంతు చేశాడు.హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ దేశవాళీ క్రికెట్‌లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఐపీఎల్‌లో గత నాలుగు సీజన్లుగా ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడుతున్నాడు. ఈ ఏడాదే ఇంగ్లండ్ కౌంటీల్లోకి అడుగుపెట్టాడు. హాంప్‌షైర్ తరపున బరిలోకి దిగాడు. 2023లో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే అందరి క్రికెటర్లలానే అతని క్రికెట్ జర్నీ కూడా అంత సాఫీగా ఏమీ సాగలేదు. ఒక లోయర్ మిడిల్ క్లాస్ కుటుంబంలో పుట్టిన తిలక్ వర్మ కెరీర్ అత్యంత ఒడిదుడుకులతో సాగింది.నంబూరి నాగరాజు, గాయత్రి దేవి దంపతులకు ఇద్దరు కుమారులు. అందులో చిన్నవాడే తిలక్ వర్మ. నాగరాజు ఒక సాధారణ ఎలక్ట్రీషియన్. తన కుటుంబ పోషణ కోసం ఎంతో కష్టపడ్డాడు. తిలక్ వర్మకు చిన్నతనం నుంచే క్రికెట్ అంటే ఇష్టం. అందరి కుర్రాళ్లలానే సరదాగా క్రికెట్ ఆడేవాడు. అయితే తన 11వ ఏట టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతున్న తిలక్ వర్మను సలామ్ బయాష్ అనే క్రికెట్ కోచ్ చూశాడు. 11 ఏళ్ల వయసులోనే అద్భుతంగా ఆడుతున్న తిలక్ వర్మను చూసి ఫిదా అయ్యాడు. అతని ప్రతిభను గుర్తించిన సలామ్ బయాష్




క్రికెటర్‌గా మంచి కెరీర్ ఉంటుందని తండ్రి నంబూరి నాగరాజుకు చెప్పాడు. కానీ తిలక్ వర్మ కోచింగ్ కోసం ఖర్చు చేసే స్థోమత తనకు లేదని ఆయన అన్నాడు. అయితే కోచ్ సలామ్ బయాష్.. ఆ ఖర్చులన్నీ తానే భరిస్తానని చెప్పి నాగరాజును ఒప్పించాడు.

సలామ్ కోచ్‌గా పని చేస్తున్న లీగాలా క్రికెట్ అకాడమీలో తిలక్ వర్మను తన సొంత ఖర్చుతో చేర్పించాడు. అంతే కాకుండా తిలక్‌కు అవసరమైన కిట్, ఇతర సామాగ్రితో పాటు రవాణ ఖర్చులను కూడా సలామ్ భరించాడు.

తిలక్ వర్మ 11వ ఏట నుంచి సలామ్ బయాష్ అన్నీ తానై చూసుకున్నాడు. తిలక్‌కు ఒక మెంటార్‌లా వ్యవహరించి.. ఒక మంచి బ్యాటర్‌గా తీర్చిదిద్దాడు. కొడుకు బాగా ఆడుతున్నాడనే విషయాన్ని గ్రహించిన నాగరాజు.. అతని కోచింగ్ కోసం మరింత కష్టపడ్డాడు. కొడుకు కావాల్సిన ఇతర అవసరాలను చూసుకున్నాడు. వారిద్దరి నమ్మకాన్ని నిలబెట్టుకున్న తిలక్ వర్మ ఏజ్ క్రికెట్‌లో సత్తా చాటి హైదరాబాద్ రంజీ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు.తిలక్ ప్రతిభను గుర్తించిన ముంబై ఇండియన్స్ అతన్ని వేలంలో కొనుగోలు చేసింది. అప్పటి నుంచి తిలక్ వర్మ వెనుదిరిగి చూసుకోలేదు. ముంబై జట్టు కారణంగా ఆర్థిక సమస్యలు తొలిగిపోయాయి. ఐపీఎల్‌లో తిలక్ సత్తా చాటడంతో టీమిండియా పిలుపు కూడా దక్కింది. పొట్టి ఫార్మాట్‌లో తనదైన శైలిలో చెలరేగిన తిలక్.. జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. పాకిస్థాన్‌తో ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ చేసి చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ ఇతర ఫార్మాట్లలోకి కూడా ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. కోచ్ సలామ్ బయాష్ కారణంగా తిలక్ వర్మ ఈ రోజు సూపర్ స్టార్‌గా నిలబడ్డాడు.

## బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా మిథున్ మన్హాస్

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగుపెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు.1979 అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్□లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి.అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆసియా కప్ ట్రోఫీతో పారిపోయిన పాకిస్థాన్ మంత్రి

పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఆసియా కప్ ఆడిన భారతదేశం, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ అంతర్గత మంత్రి కూడా అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. భారత వైమానిక జెట్లను కాల్చివేసినట్లు తన దేశం చేసిన వాదనను ప్రస్తావిస్తూ, ఇటీవల ఆయన రెచ్చగొట్టే ట్వీట్ కూడా చేశారు. అంతేకాకుండా ఉగ్రవాద భావజాలంతో భారతీయ పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పడానికి వారితో కరచాలనం, ట్రోఫీ అందుకోవడానికి నిరాకరించింది. ఏ ఇతర అధికారి నుంచైనా ట్రోఫీని స్వీకరించడానికి మెన్ ఇన్ బ్లూ సిద్ధంగా ఉందని స్పష్టంగా చెప్పింది. కానీ నఖ్వీ మాత్రం స్పందించలేదు. దీని ఫలితంగా విజేత జట్టుకు కప్ ఇవ్వలేదు. పాకిస్తాన్ తన కపట బుద్ధి చూపించుకున్నా సరే భారత జట్టు వేడుకలకు వెనుకాడలేదు. 'ఊహాత్మక ట్రోఫీ'తో సెలబ్రేషన్స్ చేసుకుంది. ఆన్‌లైన్ ఎమోజీలను వాడుకొని అభిమానులకు ఆనందాన్ని పంచింది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ విజయాన్ని రోహిత్ శర్మ ఆసక్తికరంగా జరుపుకున్నాడు,

# ఫీజును ఇండియన్ ఆర్మీకి ఇచ్చిన సూర్యా

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. ఫైనల్ గెలిచిన తర్వాత, పాకిస్తాన్ మంత్రి చేతుల మీదుగా ఆసియా కప్ ట్రోఫీని స్వీకరించడానికి టీం ఇండియా నిరాకరించింది. దీని తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నుంచ ఒక ప్రకటన వెలువడింది, దీనిలో నిజమైన ఆసియా కప్ ట్రోఫీ ఎవరి వద్ద ఉందో ఆయన వెల్లడించారు. మ్యాచ్ జెంటేషన్ తర్వాత, టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అభిషేక్ శర్మతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు, అక్కడ వారు అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీని అంగీకరించకపోవడం గురించి మాట్లాడుతూ, "నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి, ఒక ఛాంపియన్ జట్టు ట్రోఫీని తిరస్కరించడం నేను ఎప్పుడూ చూడలేదు. మాకు అలా చేయడం చాలా కష్టం, సులభం కాదు. మేం వరుసగా మంచి మ్యాచ్‌లను గెలిచాం మరియు మేము ఈ ట్రోఫీకి అర్హులం. నేను ఎక్కువ చెప్పనవసరం లేదు, ఎందుకంటే మేం టోర్నమెంట్‌ను అద్భుతంగా ముగించాము."ఆసియా కప్ ట్రోఫీ గురించి సూర్యకుమార్ యాదవ్ ఇలా అన్నాడు, "నాకు, ట్రోఫీ నా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంది. నా జట్టులోని 14 మంది ఆటగాళ్లు, సహాయక సిబ్బంది నా వద్ద ఉన్న నిజమైన ట్రోఫీ. నాకు, నిజమైన ట్రోఫీ ఆసియా కప్ ప్రారంభం నుంచి మాకు మద్దతు ఇచ్చిన వ్యక్తులే. మేము ఎప్పటికీ నాతో నిలిచి ఉండే మంచి జ్ఞాపకాలతో ఇక్కడి నుంచి బయలుదేరుతున్నాము." గెలిచిన తర్వాత, పెద్ద తెరపై ఇలా రాశారని సూర్యకుమార్ యాదవ్ అన్నారు: "భారతదేశం, 2025 ఆసియా కప్ ఛాంపియన్లు, మీరు దాని కోసమే ఆడుతున్నారు." అని రాశారని ఆటగాళ్లందరూ దీనికి అంగీకరిస్తారని భావించాడు. అభిషేక్ శర్మ దానికి తల ఊపాడు. విజేత ఎవరని అక్కడే ఉన్న పాకిస్తాన్ మీడియాప్రతినిధిని అడిగాడు సూర్య, అతను కూడా మీరే అని చెప్పాడు. దీనికి సూర్య నవ్వుతూ స్పందిస్తూ "చూడండి, అతను అవును అని కూడా చెప్పాడు" అని అన్నాడు. ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యను టీం ఇండియా ప్రవర్తన గురించి ప్రశ్నించాడు, భారతదేశం పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని లేదా సల్మాన్ అలీ అఘాతో ఫోటోషూట్ చేయలేదని పేర్కొన్నాడు. పాకిస్తాన్ జర్నలిస్ట్ ప్రశ్నకు సూర్య రోహిత్ శైలిలో స్పందించాడు.మ్యాచ్ తర్వాత ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యకుమార్ యాదవ్‌ను ఇలా అడిగాడు, "ఈ టోర్నమెంట్ అంతటా మీరు పాకిస్తాన్ జట్టుతో ప్రవర్తించిన విధంగా, మీరు కరచాలనం చేయలేదు, ట్రోఫీ కోసం ఫోటోషూట్ చేయలేదు, అప్పుడు మీరు విలేకరుల సమావేశం నిర్వహించారు, క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకువచ్చిన మొదటి కెప్టెన్ మీరేనని మీరు అనుకుంటున్నారా?"సూర్యకుమార్ యాదవ్ మొదట "నువ్వు మాట్లాడాలనుకుంటున్నావా లేదా?" అని అడిగాడు. తర్వాత, నవ్వుతూ, ఒక మీమ్ వీడియో శైలిలో, "నువ్వు కోపంగా ఉన్నావా? నాకు ఆ ప్రశ్న కూడా అర్థం కాలేదు" అని అన్నాడు. సూర్య స్పందన అక్కడున్న



వారందరినీ నవ్వించింది.ఇంతలో, ఒక జర్నలిస్ట్, "మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని స్వీకరించబోమని %రాజజ%కి %దీజజ×% ఇమెయిల్ పంపింది. ఇది అధికారిక నిర్ణయమా లేక మీ వ్యక్తిగత నిర్ణయమా?" అని అడిగాడు. సూర్య, "మీరు ఏ ఇమెయిల్ గురించి ప్రస్తావిస్తున్నారో నాకు తెలియదు, కానీ ఈ నిర్ణయం మైదానంలోనే తీసుకున్నాం. మీరు ఎప్పుడు గెలుస్తారు, చాలా బాగా ఆడినప్పుడే కదా, టోర్నీ మొత్తం బాగా ఆడాం మేం ట్రోఫీకి అర్హులం కాదా." అప్పుడు జర్నలిస్ట్ అవును అని అన్నాడు, దానికి సూర్య, "మీరు ఇప్పటికే దానికి సమాధానం ఇచ్చారు" అని బదులిచ్చారు."నేను క్రికెట్ ఆడుతున్నప్పటి నుంచి, ఛాంపియన్ జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడం నేను మొదటిసారి చూశాను. మేము చాలా కష్టపడి ఈ టోర్నమెంట్‌ను గెలుచుకున్నాము. మేము దానికి అర్హులం. ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. నా ట్రోఫీలు నా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నాయి. 14 మంది ఆటగాళ్లు సహాయక సిబ్బంది అందరూ నాతో ఉన్నారు. ఇవే నిజమైన ట్రోఫీలు." అని అన్నారు.

సూర్యకు టోర్నీలో వచ్చిన ఫీజు మొత్తాన్ని భారత ఆర్మీకి ఇస్తున్నట్టు ప్రకటించాడు. ఇది వివాదం అయ్యే అవకాశం ఉందంటూనే ఇదో మంచి పరిణామంగా సూర్య అభిప్రాయపడ్డాడు. దీన్ని కూడా వివాదం చేయబోరని అనుకుంటున్నట్టు చెప్పాడు. గంభీర్ పై తనకు అపారమైన నమ్మకం ఉందని, తన స్వభావాన్ని ఎప్పుడూ అనుమానించనని సూర్య వెల్లడించాడు. అతను ఇలా అన్నాడు: "ప్రతి ఓవర్, రెండు ఓవర్లు, మూడు ఓవర్లు తర్వాత, నేను డగౌట్ వైపు చూస్తాను, నేను అతని వైపు చూస్తాను, అతను ఏదో ఒకటి చెబుతాడు, ఎందుకంటే బయటి నుంచి ఆట పూర్తిగా భిన్నంగా కనిపిస్తుంది. కొన్నిసార్లు, నేను మైదానంలో ఉన్నప్పుడు, ఎవరు బౌలింగ్ చేయాలి, ఏ ఫీల్డ్ ప్లేస్‌మెంట్ చేయాలో నా మనస్సులో చాలా విషయాలు తిరుగుతూ ఉంటాయి, కానీ అతను బయటి నుంచి ఏదైనా సిగ్నల్ ఇచ్చిన వెంటనే, నేను ఆలోచించకుండా చేస్తాను,"పాకిస్తాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో హార్దిక్ పాండ్యా లేనప్పుడు గౌతమ్ గంభీర్ శివమ్ దూబేను ఎలా నమ్మాడో కూడా భారత కెప్టెన్ మాట్లాడాడు. "మా ఇద్దరికీ ఒకరిపై ఒకరికి అంత నమ్మకం ఉంది, ఈ ఆట (ఆసియా కప్ ఫైనల్) కూడా, దురదృష్టవశాత్తు హార్దిక్ ఆడలేదు. దీంతో మాకు అదనపు బ్యాటర్ కూడా కావాలి" అని సూర్య చెప్పాడు.."శివం దుబే హార్దిక్ పాండ్యా స్థానంలో బాధ్యత తీసుకుంటాడని గౌతమ్ గంభీర్ చెప్పాడు, నేను అదే అనుకున్నాను, అని చెప్పాను. అతనే సరైన ఎంపికని అనిపిస్తుంది, నేను సరే అన్నాను. దాని గురించి మరింత చర్చించకూడదు, అతను కొత్త బంతిని బౌలింగ్ చేయనివ్వండి, అతను ఆ బాధ్యతను తీసుకోనివ్వండి అని చెప్పాడు. అతను మైదానంలో అదే అద్భుతం చేశాడు."



"రాజా సాబ్" సినిమా ట్రైలర్ రిలీజ్, సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న మూవీ.

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ వచ్చేసింది. ఈ ట్రైలర్ కోసం రెబల్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. వారి వెయిటింగ్ కు తెరదించుతూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో "రాజా సాబ్" ట్రైలర్ పండుగ ఫీస్ట్ ను అందిస్తూ రిలీజైంది. ఫన్, ఫియర్ తో పాటు వింటేజ్ ప్రభాస్ ను అల్ట్రా స్టైలిష్ గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్ గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్ తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం ఆసాధ్యం. 'అభీ దేఖ్ లీజియో...' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజా సాబ్ గా హవేలీలోకి అడుగుపెడతాడు ప్రభాస్. రాజా సాబ్ లుక్ లో ప్రభాస్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ వన్స్ మోర్ అనేలా ఉంది. హవేలీలో జరిగిన ప్రతి ఘటన ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా పిక్చరైజ్ చేశారు దర్శకుడు మారుతి. మొసలితో ప్రభాస్ చేసిన ఫైట్, దుష్టశక్తులతో పోరాడే తీరు ట్రైలర్ లో హైలైట్ గా నిలుస్తోంది. ఈ హారర్ ఎలిమెంట్స్ తో పాటు బ్యూటిఫుల్ హీరోయిన్స్ తో ప్రభాస్ చేసిన ఫన్, రొమాంటిక్ సీన్స్ మరో ఆకర్షణగా మారాయి. "రాజా సాబ్" ట్రైలర్ లోని హై టెక్నికల్ వ్యాల్యూస్, సీజీ వర్క్స్ ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎంత అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మించిందో చూపిస్తున్నాయి. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి తను ప్రామిస్ చేసినట్లే రొమాంటిక్ హారర్ కామెడీ జానర్ లో వింటేజ్ ప్రభాస్ తో ఒక ఫుల్ మీల్స్ లాంటి మూవీని హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా రూపొందించినట్లు ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. వచ్చే సంక్రాంతి పండక్కి జనవరి 9న "రాజా సాబ్" వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ చిత్రంతో బాక్సాఫీస్ రికార్డుల్లో రెబల్ స్టార్ ప్రభాస్ కొత్త రికార్డులు సృష్టించబోతున్నారు. నటీనటులు – ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్, సంజయ్ దత్, తదితరులు



# "హైలెస్సో" గ్రాండ్ లాంచ్

## - ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టిన వివి వినాయక్

సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ బుల్లితెర, వెండి తెర రెండింటిలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అతని కొత్త చిత్రం ఈరోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంను వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి హైలెస్సో అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. ఇది పల్లె వాతావరణంలో తరచూ వినిపించే మాట నుంచి తీసుకోవడం విశేషం. టైటిల్ లోగోను ఓడ ఆకారంలో డిజైన్ చేసి 'S' అక్షరాన్ని మహిళా కాలు ఆకారంలో చూపించారు. చేతిలో ఆయుధం పట్టిన ఓ మిస్టీరియస్ ఫిగర్ ఆకట్టుకుంది. టైటిల్ పోస్టర్‌కు మైథలాజికల్, రూరల్ టచ్ ఇచ్చారు. బంగారు పాదసరాలు, మేత్తెలతో అలంకరించిన కాలు, పెద్ద పచ్చ ఆకు మీద అడుగు వేస్తూ కనిపిస్తుంది. ఆ ఆకుపై వేపుడు కోడి, మేక తలలు, అన్నం, పూలు, సింధూరంతో కూడిన బ్యాక్ డ్రాప్ ఉంటుంది. దాని పక్కన రక్తం తడిసిన ఖడ్గం ఉండటం, దేవతా శక్తి, త్యాగం, ఘర్షణలకు సంకేతంగా నిలుస్తుంది. ఈ పోస్టర్‌నే చూసి కథ ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతోందో అర్థమవుతుంది. ఈ చిత్రం లాంచ్ వేడుక ఘనంగా జరిగింది. హీరో నిఖిల్ టైటిల్‌ను లాంచ్ చేశారు.
బన్నీ వాసు స్క్రిప్ట్‌ను అందజేశారు. దర్శకులు వశిష్ట, చందూ మొండేటి, మెహర్ రమేశ్ కెమెరాను ఆన్ చేయగా, ముహూర్తపు షాట్‌కు వి.వి. వినాయక్ క్లాప్ కొట్టారు. దర్శకుడు ప్రసన్న కుమార్ స్వయంగా యాక్షన్ చెప్పారు. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. మూవీ లాంచింగ్ సందర్భంగా సుధీర్ ఆనంద్ మాట్లాడుతూ.. మీడియా అందరికీ థాంక్యూ సో మచ్. వచ్చిన ముఖ్య అతిథులందరికీ థాంక్యూ సో మచ్. కుటుంబ సభ్యులు లాగా వచ్చి అందరూ విషెస్ అందించినందుకు థాంక్యూ సో మచ్. మోషన్ పోస్టర్, టైటిల్ లాంచ్ చేసిన నిఖిల్ గారికి థాంక్యూ సో మచ్'అన్నారు

# 'ప్రేమించాలని డిసైడ్ అయితే ఎన్నొచ్చిన యుద్ధం చేయాల్సిందే' ...

## ఆకట్టుకుంటోన్న 'శశివదనే' ట్రైలర్

రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న రిలీజ్ కానున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. 'గల గల పారే గోదావరి గట్టుతో కళ కళలాడే అందమైన పల్లెటూరులో ఓ అమ్మాయిని చూడగానే తొలి చూపులోనే అబ్బాయికి ప్రేమ పడుతుంది. ప్రేమ ఆ చూపుతో మొదలైంది.. కాలం బొమ్మలా ఆగిపోయింది ఆమెతో పాటే నా మనసు కూడా మాయమైంది' అనే డైలాగ్ హీరోయిన్‌పై హీరోకి లవ్ డెప్త్ ఏంటో చెబుతోంది. 'లంకలోని సీత కోసం రాముడు సముద్రాలు దాటినట్లు.. నీ సైకిల్ పాప కోసం నువ్వు ఈ గోదారి దాటుతున్నావన్నమాట' ఈ డైలాగ్ చూస్తే తన మనసుకి నచ్చిన ప్రేయసి కోసం హీరో గోదారి దాటి వెళ్లి అన్వేషిస్తాడని. దానికి తగినట్లుగానే సన్నివేశాలను చూపించారు. చివరకు హీరోయిన్ కనపడగానే హీరో పడే భావోద్వేగ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. 'ఆడపిల్లలు మన జీవితంలోకి కోరికల తోను, ఆశలతోను రారురా..జీవితంలో తోడుగా ఉంటామని భరోసాతో వస్తారు... మనతో చేయ్యట్టుకుని ఏడడుగులు నడుస్తారు' 'నాకు ఊహ తెలియని వయసు నుంచి నా అనుకున్న బంధం నాన్న.. ఊహ తెలిసిన తర్వాత నా అనుకున్న బంధం మీరు' అంటూ హీరోయిన్‌కి హీరో తన ప్రేమను చెబితే, 'ఇంత ప్రేమ నా నుంచి ఎప్పటికీ దూరం కాదుగా రాఘవ' అంటూ హీరోయిన్ ప్రేమగా హీరోని రిక్వెస్ట్ చేసే సన్నివేశం ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ గాఢతను తెలియజేస్తోంది. 'ప్రేమించాలని డిసైడ్ అయితే



ఎన్నొచ్చిన యుద్ధం చేయాల్సిందే' అని హీరోకి తండ్రి చెప్పటం చూస్తే ప్రేమలో హీరోకి ఎదురైన సమస్య గురించి తెలుస్తుంది. అక్కడి నుంచి మనకు విలన్ పాత్ర ఎలా ఉండబోతుంది.. తన వల్ల హీరో పడ్డ ఇబ్బందులను ట్రైలర్‌లో చూపించే ప్రయత్నం చేశారు. 'జాగ్రత్తగా వెళ్లి.. జాగ్రత్తగా తిరిగి రా' అంటూ హీరోకి హీరోయిన్ జాగ్రత్త చెప్పటం, 'ప్రేమతో వెళ్తున్నా.. వచ్చాక ప్రపంచాన్నే గెలుద్దాం' అని హీరో చెప్పటం.. దానికి హీరో నుంచి హీరోయిన్ ప్రామిస్ తీసుకోవటంతో ట్రైలర్ ముగిసింది. గోదావరి నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథలోని సన్నివేశాలు ట్రైలర్‌లోనే హృదయాలను హత్తుకుంటుంటే సినిమాలో ఎమోషన్స్ ఎలా ఉండబోతున్నాయనే క్యూరియాసిటీ అయితే కలుగుతోంది. శరవణ వాసుదేవన్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. సాయికుమార్ దారా అందించిన విజువల్స్ చాలా రిచ్‌గా ఉన్నాయి. గ్యారీ బి.హెచ్. ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

# 'థామా' తప్పకుండా ఆడియన్స్ అలరిస్తుంది

## ప్రెస్ మీట్ లో హీరో ఆయుష్మాన్ ఖురానా

## 'థామా' చాలా కొత్త క్యారెక్టర్ చేశాను. ఆడియన్స్ సర్ ప్రైజ్ అవుతారు: హీరోయిన్ రష్మిక మందన

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్స్ గా తెరకెక్కిన సినిమా 'థామా'. హారర్ కామెడీగా రూపొందిన ఈ సినిమాకి ఆదిత్యా సర్పోత్దార్ దర్శకత్వం వహించారు. పరేష్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రలు పోషించారు. మాడాక్ ఫిల్మ్స్ సమర్పణలో దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మించారు. ఈ మూవీ అక్టోబరు 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ హైదరాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మాడాక్ ఫిల్మ్స్ యూనివర్స్ లో భాగమవడం చాలా ఆనందంగా ఉంది. మాడాక్ ఫిల్మ్స్ హారర్ కామెడీ యూనివర్సిటీలో వస్తున్న నెక్స్ట్ చాప్టర్ థామా. బేతాళ్ కి హెడ్ థామా. రష్మిక గారితో ఫస్ట్ టైం కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. రష్మిక బ్రిలియంట్ పెర్ఫార్మర్. ఫస్ట్ టైం హైదరాబాద్ ఫిలిం ప్రమోషన్ కోసం వచ్చాను. అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇక్కడకి రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమాని తమిళనాడు, ఊటీ లో కూడా షూట్ చేసాము. ఇది ఫుల్ పాన్ ఇండియా ఫిలిం. నేను ప్రతి సినిమాకి ఒక కొత్త కాన్సెప్ట్ ఉండేలా చూస్తుంటాను. ఈ సినిమా కాన్సెప్ట్



కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది. ఫస్ట్ టైం ఇంత యాక్షన్ చేశాను. ఇలాంటి క్యారెక్టర్ చేయడం నాకు చాలా కొత్తగా అనిపించింది. అందరూ 21 అక్టోబర్ నా థియేటర్స్ కి వచ్చి ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ రష్మిక మందన మాట్లాడుతూ... మాడాక్ హారర్ కామెడీ ఫిలిమ్స్ లో చాలా మంచి కాన్సెప్ట్ ఉంటుంది. కథకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. పర్ఫార్మెన్స్ లో అమేజింగ్ గా ఉంటాయి. ఈ యూనివర్స్ కి ఆడియన్స్ నుంచి చాలా మంచి ఆదరణ ఉంది. అలాంటి సినిమా చేస్తున్నప్పుడు కచ్చితంగా మనపై రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. ఈ అవకాశం ఇచ్చిన మాడాక్ ఫిలింస్ కి థాంక్యూ. తప్పకుండా ఈ సినిమా వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఉంటుంది. ప్రతి సినిమాకి ఒక కొత్త క్యారెక్టర్ చేయాలని ప్రయత్నిస్తుంటాను. ఈ సినిమాతో కూడా ఆడియన్స్ ని సర్ప్రైజ్ చేస్తానని భావిస్తున్నాను. ఈ సినిమా 21 అక్టోబర్ రిలీజ్ అవుతుంది. అందరూ థియేటర్స్ లో చూసి మీ బ్లెస్సింగ్స్ అందిస్తారని కోరుకుంటున్నాను.



# మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ : సమంత

**టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.**

# గచ్చిబౌలిలో సినీ ప్రముఖుల సమక్షంలో వైభవంగా ప్రారంభమైన 3 keyz Spice కిచెన్ అండ్ కాఫీ లాంజ్ ప్రారంభం

ప్రముఖ సినీ డైరెక్టర్ రామ్ గణపతి మరో ముందడుగు వేశారు. ఆయన స్థాపించిన 3 keyz spice కిచెన్



అండ్ కాఫీ లాంజ్ నిన్న హైదరాబాద్ గచ్చిబౌలి లో వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హీరో ఆకాష్ పూరి, సాయి రోనక్, ప్రముఖ దర్శకనిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం శ్రీలేఖ,chota bheem adhinetha Rajiv chilaka,actor Ajay Ghosh, sameer, thagubothu Ramesh,బెజవాడ బేబక్క, హీరోయిన్ మదులగ్నదాస్, big boss fame Ashwini sree,తదితరులు విచ్చేసి ఈ హోటల్ ఇనాగరేషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోటల్ founder and CEO రామ్ గణపతి మాట్లాడుతూ "మా రెస్టారెంట్లో కాఫీ నుండి బిర్యానీ వరకు అన్ని రకాల continental ఐటమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఫుడ్ లో రకరకాల వెరైటీస్ మేము అందించడానికి సిద్ధంగా ఉన్నాం. అలాగే విశాలమైన మా ప్రాంగణంలో సినిమా వాళ్ళను దృష్టిలో పెట్టుకుని స్టోరీ డిస్కషన్కు అనువైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం జరిగింది. అటు సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ నుండి ఇటు సినీ కళాకారులను అనుసంధానం చేస్తూగచ్చిబౌలి వంటి ప్రైమ్ ఏరియాలో మా 3 keyz spice కిచెన్ అండ్ కాఫీ లాంజ్ మీకు సకల హంగులతో సర్వ్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన పూరి ఆకాష్ గారికి, బెల్లం రామకృష్ణారెడ్డి గారికి, శ్రీలేఖ గారికి,Rajiv chilaka gariki, Ajay Ghosh gariki,sai ronakh ki, మిగతా సినీ ప్రముఖులందరికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అని అన్నారు.

# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756